17వ
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 28 జూన్ 2024 | పేజీలు 9

# వణికిస్తున్న విషజ్వరాలు



భయపెడుతున్న మలేరియా, టైఫాయిడ్, వైరల్ ఫీవర్‌లు... చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు మంచాన పడుతున్నారు....

రోజురోజుకు పెరుగుతున్న వైరల్ ఫీవర్, దోమకాటు బాధితులు... ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు పరుగులు పెడుతున్న జనం

దోమల నివారణకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యచరణ చేపట్టేనా....?

వర్షాలకు పట్టణాలు, గ్రామాల్లో వర్షపు, మురుగునీరు రోజుల తరబడి నిలిచిపోవడంతో దోమలు విపరీతంగా పెరుగుతున్నాయి. దోమకాటుతో విషజ్వరాలు విజృంభిస్తున్నాయి. మలేరియా, టైఫాయిడ్, వైరల్ జ్వరాలతో ప్రజలు హడలెత్తిపోతున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వర్షాలు పడుతున్నాయన్న సంబరం కంటే విష జ్వరాలు సోకుతున్నాయని ఆందోళన ప్రజల్లో ఎక్కువగా కనబడుతుంది. జలుబు, దగ్గు, తీవ్ర జ్వరాలుతో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల వద్ద జనం క్యూ కడుతున్నారు. వీ.కోట మండలంలో చాలా చోట్ల నీటి నిలువలు, దోమల ఆవాస కేంద్రాలు లేకుండా చేస్తున్నామని అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో వారికి మాత్రం కనబడడం లేదని ప్రజలు పెదవి విరుస్తున్నారు.

**వి.కోట, మేజర్‌న్యూస్:** వికోట మండలంలో వర్షాలకు పట్టణాలు, గ్రామాల్లో వర్షపు, మురుగునీరు రోజుల తరబడి నిలిచిపోవడంతో దోమలు విపరీతంగా పెరుగుతున్నాయి. దోమకాటుతో విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. మలేరియా, టైఫాయిడ్,వైరల్ జ్వరాలతో రోజురోజుకు ప్రజలు హడలెత్తిపోతున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వర్షాలు పడుతున్నాయి అన్న సంబంధం కంటే విషజ్వరాలు సోకుతున్నాయని ఆందోళనలు ప్రజల్లో ఎక్కువగా కనబడుతుంది. జలుబు, దగ్గు, తీవ్ర జ్వరాలతో ప్రభుత్వ, ప్రైవేటు, ఆసుపత్రుల వద్ద జనం క్యూపడుతున్నారు. పట్టణంలో చాలా చోట్ల నీరు నిల్వలు, దోమల అవాస కేంద్రాలు లేకుండా చేస్తున్నామని అధికారులు చెబుతున్న క్షేత్రస్థాయిలో వారికి మాత్రం కనబడడం లేదని ప్రజలు పెద్దది విరుస్తున్నారు. పలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో పెద్దమొత్తంలో మలేరియా, టైఫాయిడ్ వైరస్ ఫీవర్ బారిన పడి చికిత్స పొందుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు తీవ్ర జ్వరం, దగ్గు, జలుబు, తలనొప్పితో, బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రులకు క్యూకడుతున్నారు. మరికొందరు తీవ్ర జ్వరం, కుప్పంతో, ఊపిరి తీసుకోవడానికి ఇబ్బందులు పడడంతో ఆయా ఆసుపత్రిలో చికిత్సలు పద్దుతున్నారు.

**విజృంభిస్తున్న వైరల్, దోమకాటువి వ్యాధులు...** ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం, ఖాళీ స్థలాల యాజమాన్యాలు తమ స్థలాల్లో పేరుకుపోయిన చెత్తను, పిచ్చి మొక్కలు, నీటి నిల్వలపై దృష్టి సారించకపోవడంతో వి.కోట

మిగతా 2లో

# నా పేరు జానీ బాషా.. నేను ఎవరికీ భయపడను...

ఇక్కడ కాకపోతే ఇంకో చోట ఉద్యోగం...

నాకు ప్రోటో కాల్ డ్యూటీ ఎక్కువ...

అందుకే నా సీట్ లో నేను కనిపించను...




**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి అర్బన్ మండలంలో పనిచేస్తున్న ఓ రెవెన్యూ అధికారి తన సీట్‌లో ఎప్పుడు కనిపించడడు, అడిగితే నాకు ప్రోటోకాల్ డ్యూటీ ఎక్కువ అందుకే నా సీట్లో కనిపించను, ఏదైనా సమాచారం కావాలన్నా, సర్టిఫికెట్ల కోసం అప్లై చేస్తే వాటిపై సంతకం కావాలన్నా, చెప్పులు అరిగేలా తిరగాల్సిందే, అడిగితే నా కింద స్థాయి విఆర్‌ఓల్ని అడగండి, వారి దగ్గర సంతకాలు పెట్టుకోండి వాళ్ళు పెడితే నేను పెట్టినట్టే అంటూ నిర్లక్ష్య సమాధానం చెబుతూ నా పేరు జానీ బాషా నేను ఎవరికి భయపడను ఇక్కడ కాకపోతే ఇంకో చోట ఉద్యోగం చేస్తా నన్ను ఎవరేం చేయలేరు అంటూ అర్బన్ మండలంలో పనిచేస్తున్న రెవిన్యూ అధికారి జానీ భాష చెబుతున్న నిర్లక్ష్యం సమాధానం. అంతేకాకుండా ఆ రెవెన్యూ అధికారిపై పలు ఆరోపణలు ఉన్నాయి మంగళం పరిధిలోని కిందస్థాయి సిబ్బందితో కలిసి ఎక్కడ భూ కబ్జా జరిగిన తనకు వాటా అందాల్సిందే, అందులో భాగంగా కోళ్ల ఫారం లో ఆక్రమణ నిర్మాణంలో పెద్ద మొత్తంలో ముట్టడం, తిరుమల నగర్‌లోని ప్రభుత్వ భూములో ఆక్రమంగా నిర్మించిన ఇంటి స్థలాల్లో తన బంధువుల పేరుతో ఒక ఇంటిని నిర్మించి అమ్ముకోవడం, ల్యాండ్ కన్వర్షన్ కోసం వెళ్తే పెద్ద మొత్తంలో ఇవ్వాల్సిందే, ఏదైనా సర్టిఫికెట్ కోసం వెళ్తే చెయ్యి తడపకపోతే సంతకాల కోసం మరల మరల తిప్పించడం ఇలా చాలా ఆరోపణలు ఉన్నాయి. గత ప్రభుత్వంలో ఆ అధికారి ఆటలో సాగినయని ఈ ప్రభుత్వంలో ఆ రెవెన్యూ అధికారి లంచ గోండుతనం, ప్రోటోకాల్ డ్యూటీ అంటూ ఎప్పుడు బయట ఉండడం, నిర్లక్ష్యపు సమాధానం సాగవని, ఈ ప్రభుత్వంలోనైనా జిల్లా రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి తిరుపతి మండలం అర్బన్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మండల కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదు దారులు తెలియజేశారు.

# 1 నుంచి పింఛన్ పంపిణీ పకడ్బందీగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ ధ్యానచంద్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

జూలై 1 నుంచి అన్ని రకాల పింఛన్లను లబ్ధిదారులకు పకడ్బందీగా అందించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ధ్యానచంద్ తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, సంబంధిత కార్యదర్శులతో అన్ని జిల్లాలకలెక్టర్లతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా జిల్లా నుండి కలెక్టర్ ధ్యానచంద్ హెచ్‌ఎం సంబంధిత అధికారులతో కలిసి హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లా డుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్లను జులై 1నుంచి ఉదయం 6 గంటల నుండి పెన్షనర్ల ఇంటి వద్దే గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు ఆధార్ బయో మెట్రిక్ లేదా ముఖ ఆధారిత లేదా ఐరిస్ లేదా రియల్ టైమ్ బెనిఫిసరి ఐడెంటిఫికేషన్ సిస్టమ్ అతెంటికేషన్ బేస్డ్‌గా పంపిణీ చేయాలని ఆదేశించారు. పింఛన్లు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకంగా పేరు మార్పు చేయబడింద న్నారు. పింఛన్ కొరకు లబ్ధిదారులు ఎవరు పంచాయతీ కార్యా లయానికి రావాల్సిన అవసరం లేదని, సచివాలయ సిబ్బంది ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా లబ్ధిదారులకు ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ చేస్తామని తెలిపారు. అదే రోజు పింఛన్ల పంపిణీని పూర్తి చేయాలన్నారు. ఏమైనా మిగిలిపోయినచో మరుసటి రోజున తప్పక పూర్తి చేయాలనీ సూచించారు. పింఛనుదారులు జూలై మొదటి, రెండవ తేదీలలో తప్పక అందు బాటులో వారి ఇంటి వద్ద అందుబాటులో ఉండాలని కోరారు. గతంలో వాడుతున్న పెన్షన్ పుస్తకాలు వాడరాదని, ఈ జూలై నెలలో సామాజిక పెన్షన్ల పంపిణీ స్లిప్పులు, అక్నాలెడ్జ్మెంట్ స్లిప్పులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత సచివాలయం పరిధిలోని పంచాయితీ సెక్రెటరీ, వార్డు అడ్మిన్ సెక్రెటరీ శనివారం పెన్షన్ మొత్తాన్ని డ్రా చేసి భద్రపరచి జూలై ఒకటో తేదీ నుండి లబ్ధిదారులకు పంపిణీ సచివాలయం సిబ్బంది ద్వారా చేయాలనీ సూచించారు. సామాజిక భద్రత పింఛను కొరకు ఎవ్వరూ కూడా పంచాయితీ కార్యాలయానికి వ్యయ ప్రయాసలకోర్చి రావాల్సిన అవసరం లేదని, లబ్ధిదారుల ఇంటి వద్దకే సచి వాలయ సిబ్బంది, ప్రభుత్వఉద్యోగులు వచ్చి పంపిణీ చేస్తారని తెలిపారు. పింఛన్ల పంపిణీ కొరకు ఒక్కొక్క ఉద్యోగికి 50 గృహాలు చొప్పున మ్యాపింగ్ పూర్తి చేసి కేటాయించాల్సి ఉంటుందని, అదనంగా ఉద్యోగులు అవసరం అయితే ప్రభుత్వ ఉద్యోగులను మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. పింఛన్‌లో నాలుగు రకాల క్యాటగిరీల పింఛనుదారులలో, 11 సబ్ క్యాటగిరీలకు చెందిన పెన్షన్ దారులకు మొత్తం రూ. 7వేలు అంటే జులై మాసానికి సంబంధించి

మిగతా 2లో

# రెవెన్యూ సమస్యల పరిష్కారం పట్ల శ్రద్ధ పెట్టండి..!

విధుల్లో నిర్లక్ష్యం తగదు..

అంకిత భావంతో కష్టపడి పని చేయండి

నిజాయితీగా పనిచేస్తూ.. ప్రజలతో సత్సంబంధాలు కలిగి జిల్లా యంత్రాంగంనకు మంచి పేరు తీసుకు రండి

రాష్ట్ర ముఖ్యమంత్రి కుప్పం పర్యటనలో అందిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించండి

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**కుప్పం, మేజర్‌న్యూస్:** రెవెన్యూ సమస్యల పరిష్కారం పట్ల శ్రద్ధపెట్టి కష్టపడి పని చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం ఎంపీడీఓ కార్యాలయంలో కుప్పం ఆర్డీఓ, నియోజకవర్గ తహశీల్దార్‌లు, డిప్యూటీ తహసీల్దార్లు, ఆర్‌ఐలు, సర్వేయర్లు, విఆర్‌ఓలు సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులతో కలసి సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారం పట్ల శ్రద్ధపెట్టి పనిచేయాలని, విధుల్లో నిర్లక్ష్యం తగదని, అలసత్వం వీడి కష్టపడి పనిచేయాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కుప్పం పర్యటనలో భాగంగా అందిన అర్జీలు ఆర్డీఓకు పంపడం జరుగుతుందని, తరువాత సంబంధిత మండలాలకు అందుతాయన్నారు. ఈవినతులతో పాటు కుప్పం నియోజక వర్గంలో డ్రైవ్ తరహాలో ప్రతి సచివాలయంలో ఒక విఆర్‌ఓ ఒక విలేజ్ సర్వేయర్ ఒక బృందంగా ఏర్పడి సచివాలయ పరిధిలోని ప్రతి గడపకు వెళ్లి రెవెన్యూ సంబంధమైన పాస్ బుక్ మ్యుటేషన్‌లు, భూమి సర్వే, ఆక్రమణలు తదితర అంశాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించి నివేదికను తయారు చేయాలన్నారు. వాటిని ప్రభుత్వ నిబంధనల మేరకు

మిగతా 2లో

## రెవెన్యూ సమస్యల పరిష్కారం పట్ల శ్రద్ధ పెట్టండి..!

(మొదటిపేజీ తరువాయి)

నిర్దేశిత సమయంలోపు పరిష్కరించాలన్నారు. జూలై 15లోపు అధికారులు తమపరిధిలో పరిష్కరించగల వినతులు, సమస్యలను పరిష్క రించాలన్నారు. విధి నిర్వ హణలో ఎటువంటి ఇబ్బందులు ఎదురు అయిన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రావలన్నారు. ధృవ పత్రాల పంపిణీకి సంబంధించి పెండింగ్‌లో ఉన్న వాటికి ఆమోదం తెలిపి మంజూరు చేయాల న్నారు. నిజాయితీగా పనిచేస్తూ.. ప్రజలతో సత్ సంబంధాలు కలిగి జిల్లా యంత్రాంగం నకు మంచి పేరు తీసుకొని రావాలని హితవు పలికారు. ఈ సమీక్షలో కుప్పం ఆర్డీఓ శ్రీనివాసులు, ఏడి సర్వే గౌస్ బాషా, నాలుగు మండలాల తహసిల్దార్లు, సంబంధిత రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



## బలగాల మంగమ్మ చిత్రపటానికి నివాళి

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** ఎస్ఆర్.పురం మండలం, కటికపల్లి గ్రామానికి చెందిన, టిడిపి సీనియర్ నాయకుడు బాబు నాయుడు పెద్దమ్మ, బలగాల మంగమ్మ 70 ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం కర్మక్రియ సంద ర్భంగా పాలసముద్రం మండలం మాజీ జెడ్పిటిసి చిట్టిబాబు నాయుడు, మంగమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సాధికారసమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, వేమనాయుడు, సిద్దయ్య సెట్టి, వరదరాజు, వెంకటేష్, రవి, విశ్వనాథ నాయుడు, బాలాజీ నాయుడు, దామోదర్ రెడ్డిలు నివాళులర్పించారు.



## చౌడేపల్లి గ్రామపంచాయతీకి రూ.8లక్షలు ఆదాయం

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన వేలం పాటలో గ్రామపంచాయతీ వివిధ ఆర్థిక వనరులు వేలం పాటద్వారా ఎనిమిది లక్షల అరవై మూడు వేల ఎనిమిది వందల డెబ్బై ఐదు రూపాయలు వచ్చిందని.అందులో వారపు సంత వేలం పాట ఏడు లక్షలా ముప్పై మూడువేలా ఎనిమిది వందలా డెబ్బై ఐదు రూపాయలకు,ప్రవేటు బస్టాండ్ ఒకలక్షా ముప్పై వేల రూపాయలు రెండు వేలంను భవానిసింగ్ దక్కించుకున్నారని, ఈ వేలం పాటలో గుత్తేదారు ఒక సంవత్సర కాలపరిమితి ఉంటుందని ఐతే ఎన్నికల నియమావళి ఇన్నిరోజులు ఉండటం వలన తొమ్మిది నెలల కాలానికి మాత్రమే వర్తిస్తాయని, వారపు సంతలో ఖచ్చితంగా ప్రతి ఒక సంచికి రసీదులు ఇవ్వాలని,అలాగే ప్రవేటు బస్టాండ్ లో కూడా ప్రతి వాహనానికి ఖచ్చితంగా ఏయే వాహనానికి ఎంత వసూలు చేస్తున్నారో స్పష్టమైన రశీదులు ఇవ్వాలని గ్రామపంచాయతీ కార్యదర్శి సుధాకర్ తెల్పారు.

## అక్రమ ఇసుకపై సీఐ ఉక్కుపాదం

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని కలవకూరు స్వర్ణముఖి నది నందు అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్ల పై నాయుడుపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జగన్ మోహన్ రావు ఉక్కు పాదం మోపారు. కలవకూరు నది నందు అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం రావడంతో ఇసుక ట్రాక్టర్లను పట్టుకోవడం జరిగిందని స్థానిక ఎస్సై కే.శ్రీకాంత్ అన్నారు. అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని స్టేషన్‌కి తరలించి కేసు నమోదు చేసి జప్త్యాప్తు చేస్తున్నామని వారు తెలిపారు.

## ఆటో డ్రైవర్లు, ఓనర్లను ఇబ్బంది పెట్టొద్దు : ఎమ్మెల్యే

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కుటుంబ జీవనం కోసం రైల్వే స్టేషన్ ప్రాంతంలో ఆటో డ్రైవర్స్ ఓనర్స్‌ను ఇబ్బంది పెట్టద్దని మున్సిపల్ పోలీస్ అధికారులుకు ఎమ్మెల్యే ఆరణి శ్రీని వాసులు అన్నారు. రైల్వే స్టేషన్ ప్రాంతంలోని ఆటో యూనియన్స్ సభ్యుల గురువారం జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి రాజేష్ యాదవ్ ఆధ్వర్యంలో మూడు వందల మంది ఆటో కార్మికులు ఎమ్మెల్యేను కలిసి సమస్యలను చెప్పుకున్నారు. కొంత మంది ఆటో నాయకులు చేస్తున్న ఇబ్బందులతో పాటు, కొందురు పోలీసు, మున్సిపల్ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. ఎటువంటి ఇబ్బందులు ఇకపై ఉండవని ఎమ్మెల్యే ఆటో వర్కర్స్‌కు హామీ ఇచ్చారు.



**సందడిగా మారిన ఎమ్మెల్యే నివాసం...** ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను కలసేందుకు అధి కారులు పెద్ద ఎత్తున రావడంతో ఆయన నివాసం ప్రాంతం అధికారులు ప్రజలతో సందడిగా మారింది. ప్రజలు సమస్యలను సావధానంగా విన్న ఎమ్మెల్యే సమాధిక అధికారులు తక్షణమే వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే పలువురు ఐటి ప్రొఫెషనల్స్, మున్సిపల్, పోలీస్, అటవీ శాఖ అధికారులు ఎమ్మెల్యేను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## టెలికం కంపెనీలు వినియోగదారుల అవగాహన

**తిరుపతి మున్సిపాలిటీ, మేజర్‌న్యూస్:** గురువారం స్థానిక కమ్యూనిటీ హాల్ సీ.రామాపురం లో కాగ్ సభ్యులు ఆధ్వర్యములో టెలికాం కంపెనీలు వినియోగదారుల అవగాహన సదస్సు నిర్వహించారు. ట్రాయ్ వినియోగదారుల సభ్యులు చిట్టిబాబు మాట్లాడుతూ ప్రపంచలో టెలికాం కంపెనీ రెండవ స్థానంలో భారత్ అని తెలిపారు. మొబైల్ నంబర్ పోర్టబిలిటీ పథకా న్ని 2006 నుండి నిర్వహణ చేస్తున్నట్లు ఇప్పటి వరకు 60 కోట్ల మంది వినియోగదారులు ఈ పథకాన్ని వినియోగిస్తున్నారు తెలిపారు. 2025 నాటికి ప్రతి ఒక్కరూ బ్రాడ్బ్యాండ్ కలిగి ఉండేలా దేశవ్యాప్తంగా 6 లక్షల విలేజెస్‌లలో ఇంటర్నెట్ వుండే విధముగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో సంస్థ ప్రోగ్రామ్ అనలిస్ట్ షాలిని, ట్రెయినీస్ సోనియా, తేజ , వసుందర, రజిని, సరస్వతి, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వణికిస్తున్న విషజ్వరాలు

(మొదటిపేజీ తరువాయి)

మండలంలో దోమకాటు ద్వారా వచ్చే వ్యాధులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. గొంతులో నీరు నిల్వ ఉండడంతో దోమల వృద్ధి చెంది పగలు రాత్రి అనే తేడా లేకుండా కుడుతూ కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఈ జ్వరాలన్నిటిలోనూ ఎక్కువగా మలేరియా, టైఫాయిడ్ కేసులు ఉండడం అందులోను ఎక్కువ శాతం చిన్నారులు తల్లితండ్రులు భయానక పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

**దోమల నివారణపై కార్యచరణ ప్రకటించేనా....?** విష జ్వరాలు ప్రభలుతున్న మండలాధికారుల్లో ఎలాంటి చలనం లేకుండా ఉంది. లోతట్టు ప్రాంతాల్లో నిల్వ ఉన్న నీటిపై బ్లీచింగ్ పౌడర్ చల్లడం, పట్టణాల్లో దోమల నివారణకు పాగింగ్ చేయడం వంటి చర్యలు చేపట్టకపోవడం పట్ల విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు నివారణ చర్యలు తీసుకోవాలని వీకోట మండల వాసులు కోరుతున్నారు.



## 1 నుంచి పింఛన్ పంపిణీ
## పకడ్బందీగా చేపట్టాలి

(మొదటిపేజీ తరువాయి)

రూ.4వేలు, ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలకు సంబంధించి నెలకు 1000 చొప్పున ఏరియర్స్ మొత్తము రూ.3వేలు పంపిణీ చేయాలన్నారు. మిగిలిన క్యాటగిరీలకు ప్రస్తుతం ప్రభుత్వం పెంచిన విధంగానే నగదును పంపిణీ చేయాలని ఆదేశించారు. వృద్ధాప్య, వితంతు, చేనేత, కల్లుగీత, మత్స్యకార, ఒంటరి మహిళలు, డప్పు కళాకారులు తదితర పింఛన్ల మొత్తాన్ని రూ.3వేల నుంచి రూ.4 వేలకు పెంచుతూ ప్రభుత్వ ఆదేశాలు అందాయని, పెంచిన పెన్షన్ పెంపుదల నిర్ణయంతో జిల్లాలోని 28 కేటగిరీలకు చెందిన దాదాపు 2.69 లక్షల లబ్ధిదారులకు 182.33 కోట్లు లబ్ధి చేకూరనుందని తెలిపారు.

దివ్యాంగులు, క్షయ వ్యాధిగ్రస్తులకు ఇస్తున్న పింఛన్‌ను రూ. 3 వేల నుంచి రూ.6 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, అదేవిధంగా పూర్తి అంగవైకల్యంతో బాధపడుతున్న దివ్యాంగులకు ఇస్తున్న రూ.5 వేల పింఛన్ ను రూ.15 వేల రూపాయలకు పెంచడం జరిగిందని, కిడ్నీ, లివర్, బైలేట్రల్ ఎలిఫెంటాసిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఇస్తున్న ఫించన్‌ను రూ.5వేల నుంచి రూ.10వేలకు పెంచడం జరిగిందన్నారు. ఏఆర్‌టి (పీ.ఎల్ హెచ్ఐవీ) ఇతర రాష్ట్రాల్లో విద్యను అభ్యసిస్తున్న దివ్యాంగులైన విద్యా ర్థులకు సదరు పెన్షన్ పంపిణీ డీబీటీ ద్వారా నేరుగా వారి అకౌంటుకు జమ చేయడం జరుగుతుందని తెలిపారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ కల్పించిన హక్కులను ప్రజలు ఉపయోగించుకోవాలి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నేషనల్ హ్యూమన్ రైట్స్‌కల్పించిన హక్కులను ప్రజలు ఉపయోగించుకోవాలని నేషనల్‌చీఫ్ సెక్రటరీ బుల్లెట్ రవి తెలిపారు. చిత్తూరు హ్యూమన్ రైట్స్ కార్యాలయంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ సభ్యులచే గురువారం సమా వేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నేషనల్ చీఫ్ సెక్రటరీ బుల్లెట్ రవి పాల్గొనడం జరిగింది. జిల్లా అధ్యక్షులు డాక్టర్ ధనుంజయ నాయుడు సమావేశం నందు మాట్లాడుతూ నేషనల్ హ్యూమన్ రైట్స్ కల్పించిన హక్కుల ను ప్రజలు ఉపయోగించుకోవాలని, జాతి వర్ణ లింగ కుల మత రాజకీయ వివక్ష చిత్ర హింసలు గాని క్రూరత్వం గానీ వెట్టి చాకిరి బానిసత్వం వీటి నుండి ప్రజలు రక్షణ పొంది



హక్కులను వినియోగించుకోవాలని సరైన కారణం లేకుండా ఏ మానవున్ని నిర్బధించ కూడదని స్వేచ్ఛగా సమాజంలో విదేశాల్లో పర్యటించే హక్కు నేషనల్ హ్యూమన్ రైట్స్ హక్కు కల్పిస్తుందని తెలిపారు. ఇటీవల చిత్తూరు సమీపం గుడిపాల మండలంలోని చిత్తపారా గ్రామంలో నందిని అనే యువతని ఆస్తి తగాద కారణంగా అతి దారుణంగా కొట్టి చిత్రహింసలు పెట్టడం జరిగిందని ఈ విషయం తెలిసినవెంటనే నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ అండగా నిలిచి పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేపించి జైలుకు పంపామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పూర్ణచంద్రారెడ్డి జిల్లా ఉపాధ్య క్షులు ఐజాక్ బాబు భాస్కర్ జిల్లా కన్వీనర్ టీవీ రమణ పూతలపట్టు నియోజకవర్గం ఇంచార్జ్ రమేష్ బాబు చక్రవర్తి నాయుడు స్టేట్ యూత్ ఫోర్త్ అధ్యక్షుడు కృష్ణమూర్తి రెడ్డి అన్నమయ్య జిల్లా పీలేరు వెల్ఫేర్ సెక్రెటరీ నవీన్ కుమార్ చిత్తూరు నగర అధ్యక్షులు ఎమ్మెస్ రమణ ఉపాధ్యక్షులు సురేష్ కుప్పం నియోజకవర్గం చైర్మన్ శివాజీ శరవణ విజయ్ కుమార్ శంకరప్ప గుడిపాల మండల అధ్యక్షులు కోదండ నాయుడు, డేవిడ్ అనిల్ కుమార్ గజేంద్ర చిట్టిబాబు సతీష్ త్యాగరాజ్ నవ్య కాంత్ రెడ్డి జిల్లా మీడియా సెక్రెటరీ ప్రసాద్ పాల్గొన్నారు.

## బుద్ధుడి భావజాలం సమాజానికి ఎంతో అవసరం

### బుద్ధుని ప్రవచనం పుస్తకావిష్కరణలో వక్తలు పిలుపు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** 2 వేల ఏళ్ల క్రితమే దేశంలో జరు గుతున్న హింసను వ్యతిరేకిసూర్తి అన్యాయాలను, అక్రమాలను బట్ట బయలు చేస్తూ ప్రశ్నించడం నేర్పిన గౌతమ బుద్ధుడు వంటి వ్యక్తులు నేడు మనకు ఎంతో అవసరమని, ప్రశ్నను బతికించుకోవడం అంటే బుద్ధుడి వంటి సంస్కర్తల భావాజాలాన్ని బతికించుకోవడమేనని పలువురు వక్తలు తెలిపారు. వేమన విజ్ఞాన కేంద్రం దళిత సాహిత్య వికాస వేదిక సంయుక్త ఆధ్వర్యంలో పౌరహక్కుల ఉద్యమ నేత బొజ్జాతారకం 85వ జయంతిని పురస్కరించుకొని ఆయన రచించిన బుద్ధుని ప్రవచనం పుస్తకావిష్కరణ సభ యశోధనగర్లోని వేమన విజ్ఞాన కేంద్రంలో గురువారం సాయంత్రం నిర్వహించారు. పరిపబ్లి కన్ పార్టీ అధినేత పి. అంజయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగ విశ్రాంత న్యాయమూర్తి పి.గుర్రప్ప, సీనియర్ జర్నలిస్టు రాఘవ, సీఐటీయూ నేత కందారపు మురళి, మల్లేశ్వం రావు, కవి గొడుగు చింత గోవిందయ్య. వేమన విజ్ఞాన కేంద్రం ప్రధాన కార్యదర్శి మల్లారపు నాగార్జున హాజరై బుద్ధని ప్రవచనం పుస్తకాన్ని ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ బొజ్జాతారకం సేవల ను కొనియాడారు. ఆయన రచించిన బుద్ధుని ప్రవచనం పుస్తకం, దాని ప్రాధాన్యతను వక్తలు ప్రస్తావించారు. దేశంలో ఏకపక్ష విధానాలు, అప్రజాస్వామిక ధోరణలు పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రాచీన బౌద్ధం ఈ దేశానికి ఎప్పుడో మార్గ నిర్దేశం చేసిందన్నారు. ఈ మార్గాన్ని కొనసాగించడమే నేడు ప్రజల ముందున్న ప్రధాన కర్తవ్య మన్నారు. భారతీయ తత్వ శాస్త్రంలో బౌద్ధానికి ప్రత్యేకమైన ప్రాధా న్యత ఉందని, దేవుడు, దయ్యం, స్వర్గం, నరకం, పునర్జన్మ వంటి మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా వేల ఏళ్ల కిందటే గౌతమ బుద్ధుడు దిశానిర్దేశం చేశారన్నారు. ఈ దేశంలో బౌద్ధం ప్రతిష్టాత్మకమైన పాత్ర ను వెయ్యి ఏళ్ల పాటు నిర్వహించిందని, అలాంటి బౌద్ధం కనుమరు గైందన్నారు. కులాల పేరిట, మతాల పేరిట ఒకరికొకరు నిందించు కునే తీవ్రమైన పరిస్థితులు దేశంలో ఏర్పడ్డాయని గుర్తు చేశారు. రానున్న కాలంలో మేధావులు ప్రశ్నించడం మరింత పెరగాలని అందుకోసం వేమన విజ్ఞాన కేంద్రం, దళిత సాహిత్య వికాస వేదికలు సంయుక్తంగా కృషి చేస్తాయని వక్తలు ఉద్ఘాటించారు.



## చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానం హుండీ లెక్కింపు



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట పట్టణంలో వెలసి ఉన్న చెంగాళమ్మ పరమేశ్వరి అమ్మవారి హుండీలెక్కింపు గురువారం జరిగినది. 105రోజులకు గాను రూ.58,51,539లు నగదు, విదేశీకరెన్సీ డాలర్స్ 27, దిరహమ్స్ 5, మలేషియా 1 రింగ్గిట్, కువైట్ ధీనార్, సింగపూర్ డాలర్ 10, వియత్నం దొంగ్-20, ఇంగ్లాండ్-5 పౌండ్స్, ఫిలిపెన్స్ 100 పిసో, బంగారం 45 గ్రాములు, వెండి 120 గ్రాములు ఆదాయం చేకూరినది. దేవస్థానము సిబ్బంది, మెప్మా సభ్యులు, విశ్రాంతి బ్యాంకు ఉద్యోగులు, పోలీస్ శాఖ సిబ్బంది, రెవిన్యూ శాఖ సిబ్బంది, దేవాదాయ శాఖ, ఇన్స్పెక్టర్ సి.హెచ్.శ్రీనివాసబాబు పర్యవేక్షణలో, సహాయ కమీషనరు, కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు సమక్షంలో లెక్కింపు జరిపినట్లు సహాయ కమిషనర్, కార్ల నిర్వహణ అధికారి ప్రకటించారు.

## వాసు ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యా సామాగ్రి వితరణ



**ఐరాల, మేజర్‌న్యూస్:** ఐరాల మండలం 35 యర్లంపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల నందు విద్యార్థులకు వాసు ట్రస్ట్ నిర్వాహకులైన ఎస్.రాజారాం, ఎస్. సుబ్రహ్మణ్యం, ఎస్.ఈశ్వర్ ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు, పెన్సిల్ సెట్టు, స్లేట్ పెన్సిల్స్, స్లేట్స్, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ-2 దామోదర్ నాయుడు మాట్లాడుతూ పేద విద్యార్థులకు, వాసు ట్రస్ట్ నిర్వాహకులు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాలు సదరు ట్రస్ట్ ద్వారా మరికొన్ని పాఠశాలలకు పంపిణీ చేస్తే చాలా బాగుంటుందని కొనియాడారు. అనంతరం వాసు ట్రస్ట్ నిర్వాహకులకు పాఠశాల తరపున సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె .అజిత, సర్పంచ్ కె .మల్లేశ్వరి, ఎంపీటీసీ లతా రాజేష్ రెడ్డి, జూ పార్క్ మాజీ డైరెక్టర్ మణి యాదవ్, ఉపాధ్యాయులు ఎన్.జనార్ధన్, ఎన్.గాయత్రి, ఎం.సరిత రెడ్డి, టి .మహాదేవి, జి. గుణసుందరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## డయేరియా పట్ల అవగాహన అవసరం



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** డయేరియా పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని మునిసిపల్ మార్కెట్ ఉర్దూ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముక్తర్‌అహ్మద్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్థానిక మునిసిపల్ మార్కెట్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో స్టాప్ డయేరియా క్యాంపియన్ 2024, కార్యక్రమం మునిసిపల్ మార్కెట్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ముక్తర్‌అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం కారణంగా విద్యార్థులు పరిశుభ్రతను పాటించాలని భోజనానికి ఉపక్రమించే ముందు చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్య సిబ్బందిచే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 44వ డివిజన్ సానిటరీ ఇన్స్పెక్టర్ గీత, సచివాలయ వైద్య సిబ్బంది, పాఠశాల పేరెంట్స్ కమిటీ పాల్గొన్నారు.

## ప్రగతి సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు



**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన వాకాడులోని నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇటీవల 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో మండల స్థాయిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు గురువారం పూర్వపు విద్యార్థులు నగదు బహుమతులు ప్రధానం చేశారు. ఎంఈఓ నసీం అలీ చేతులు మీదుగా ప్రోత్సాహ నగదు బహుమతులను విద్యార్థులకు అందజేయడం జరిగింది. మండల టాపర్‌గా నిలిచిన మంజుషకు ప్రథమ బహుమతిగా రూ.20వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన పి.కీర్తికి రూ.15 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన లోకేష్కు రూ.10 వేలు నగదును అందజేయడం జరిగింది. 1999లో ఇదే పాఠశాలలో పదోతరగతి చదివిన పూర్వపు విద్యార్థులు ముందుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సాహిస్తూ నగదు బహుమతులు, స్టీల్ అందజేయడం అభినందనీయమని ఎంఈఓ కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ప్రవీణ్ కుమార్, పాధ్యాయులు బాలసుబ్రమణ్యం. పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక సేవా కార్యకర్తకు సన్మానం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు అటవీ శాఖ అధికారి (ఎఫ్ఆర్ఓ) జి.శివన్నపలమనేరు పట్టణానికి చెందినసామాజిక సేవ కార్యకర్త మధుమోహన్ రావును ఎఫ్ఆర్ఓ కార్యాలయానికి పిలిపించి శాలువా కప్పి సన్మానించారు. అందుకు సేవా కార్యకర్త మధుమోహన్ రావు ఎఫ్ఆర్ఓ శివన్నకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మొక్కు తీర్చుకున్న తెదేపా అభిమానులు

**ఓజిలి నుంచి తిరుమలకు పాదయాత్రతో వెంకన్న దర్శనం**



**ఓజిలి, మేజర్‌న్యూస్:** నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రిగా, సూళ్ళూరుపేట ఎమ్మెల్యేగా మాజీ ఎంపీ నెలవలసుబ్రహ్మణ్యం కుమార్తె సూళ్ళూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ గెలుపొందడంతో ఓజిలి తెలుగుదేశం పార్టీ నాయకులు మైలం జయచంద్ర రెడ్డి, తేదేపా సీనియర్‌నాయకులు కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, తిరుపతి పార్లమెంట్ బీసీసెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకట సుబ్బయ్యయాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి తిరుమలలో కొలువై ఉన్న వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని, మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం గురువారం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీని, మాజీ ఎంపీ సులూరుపేట నియోజకవర్గ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట తెదేపా సీనియర్ నాయకులు సిరసం భేటీ విజయ్ భాస్కర్ రెడ్డి, గున్నం సేవ ట్రస్ట్ అధినేత తేదేపా సీనియర్ నాయకులు గున్నం రెడ్డి మధుసూదన్ రెడ్డి, జనసేన సులూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ ఉయ్యాల ప్రవీణ్, నాయకులు 786 రఫీ,మండల అధ్యక్షులు గుజ్జులపూడి విజయ్‌కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, మండల ప్రధానకార్యదర్శి దాసరి నిరంజన్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించి వారికి తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వర స్వామి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారితోపాటు శ్యామంత్ రెడ్డి, ఓజిలి వెంకటయ్య, షేక్ రఫీలు పాల్గొన్నారు.

## ఎంపీకి మాజీ ఎమ్మెల్యే అభినందనలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఢిల్లీలో తిరుపతి పార్లమెంట్ సభ్యులు మద్దిల గురుమూర్తిని శ్రీకాళహస్తి మాజీ శాసనసభలు బియ్యపు మధుసూదన్‌రెడ్డి కలిశారు. ఎంపీగా గురుమూర్తి ప్రమాణ స్వీకారం సందర్భంగా గురుమూర్తిని కలిసి వారు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. చిన్నవయసులో రెండోసారి కూడా ఎంపీగా గురుమూర్తి గెలవడం పట్ల వారు హర్షం వెలిబుచ్చారు. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి వెంట ఏర్పేడు మండల వైఎస్ఆర్సిపి లీడర్లు శ్రీనివాస్‌యాదవ్, ఐతేపల్లి గురునాధం, జీపి.యాదవ్, సౌడేపల్లి ధనుష్, ఎస్ఎంఆర్ హెల్పింగ్ హాండ్స్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొని గురుమూర్తికి శుభాకాంక్షలు తెలిపారు.



## యువరాజుల నాయుడుకి ఎమ్మెల్యే పరామర్శ



**ఐరాల, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి యువరాజుల నాయుడుని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళిమోహన్ పరామర్శించారు. గత నాలుగు రోజులుగా డెంగీ జ్వరంతో భాధపడుతూ ఇంట్లోనే యువరాజుల నాయుడు చికిత్స పొందుతున్నారన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మురళిమోహన్ బంగారుపాళ్యం మండల పార్టీ అధ్యక్షులు ఎన్.పి.జయప్రకాశ్ నాయుడు ఆయన స్వగ్రామం పూతలపట్టు మండలం, అమ్మేపల్లి కొత్తూరు గ్రామంకు వెళ్ళి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. త్వరగా ఆయన కోలుకోవాలని, మళ్లీ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఆ దేవదేవుని ఆశీస్సులతో పూర్తి ఆరోగ్యవంతులు కావాలని ఎమ్మెల్యే మురళిమోహన్ ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం మండల పార్టీ అధ్యక్షులు ఎన్.పి.జయప్రకాశ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ స్కూల్‌లో పాఠ్య పుస్తకాలు పంపిణీ

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్ నందు పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యార్థులం దరికీ ఎల్లప్పుడు మెరుగైన విద్యాబోధన విద్యా ప్రమాణాలు అందించడంలో ఎప్పుడు ముందువుంటారని, విద్యార్థులందరూ శ్రద్ధతో విద్యను అభ్యసించి జీవితంలో ముందుకు ఎదగాలని కోరారు. చదువును నిర్లక్ష్యం చేయకుండా బాగా చదివి ఉన్నతస్థాయిని చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు విశ్వనాధ్ నాయుడు, కార్యదర్శి నాగరాజు, ఉదయ్ కుమార్, చంద్రశేఖర్, ఆర్ఎస్ మని, ఏఎంసి నాగరాజు రామచంద్రప్ప, రమేష్, నడింపల్లి సర్పంచ్ బాలకృష్ణ, హరినాథ్ రెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ మంజునాథ్, నోబెల్ స్కూల్ కరెస్పాండెంట్ సురేష్, ఎంఈఓ చంద్రశేఖర్, స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయ బృందం పలువురు నాయకులు పాల్గొన్నారు.



# అక్షర యోధుడుకి అశ్రు నివాళి

**జిల్లా టీడీపీ కార్యాలయంలో సంస్మరణ సభ**



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** అక్షర యోధుడు, పాత్రికేయుడు, వ్యాపారవేత్త రామోజీరావుకి చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ నాయకులు గురువారం ఘననివాళి అర్పించారు. వారు మాట్లాడుతూ రామోజీరావు ఒక వ్యక్తి కాదని ఒక వ్యవస్థని ఒక మహోన్నత శక్తి అని తెలుగుదేశం పార్టీ నాయకులు కొనియాడారు. ఒక సామాన్య కుటుంబంలో పుట్టి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారని, కొన్ని లక్షలాది మంది కుటుంబాలకి ఉపాధి కల్పించిన వ్యక్తి అని కొనియాడారు. కష్టానికి, శ్రమకు, నీతికి, నిజాయితీకి, ధైర్యానికి, పట్టుదలకి మారుపేరు రామోజీరావు అని అన్నారు. రామోజీరావు ఎన్ని ఇబ్బందులు వచ్చినా, ఎన్ని కష్టాలు వచ్చినా నమ్ముకున్న సిద్ధాంతం నుండి పక్కకు పోలేదని అన్నారు. పాత్రికేయ రంగంలో విలువలకి ప్రాధాన్యత ఇచ్చి, నిజాన్ని నిర్భయంగా చెప్పినటువంటి వ్యక్తి రామోజీరావు గారిని కొనియాడారు. రామోజీరావు లాంటి వ్యక్తిని నూతనంగా వచ్చేటువంటి యువకులు, పారిశ్రామిక వేత్తలు, పాత్రికేయులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పార్టీ కార్యాలయంలో ఘన నివాళులర్పించి, ఆయనకి కర్పూర హారతులతో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు చిత్తూరు జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు సిఆర్ రాజన్, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, టిడిపి జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు చంద్ర ప్రకాష్ ,మాజీ మేయర్ కటారి హేమలత, రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్, సప్తగిరి ప్రసాద్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, మొదలియార్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు త్యాగరాజన్, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు శశికర్‌బాబు, సుబ్రహ్మణ్యం నాయుడు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ళ హేమాద్రి నాయుడు, రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి విజయ, తెలుగు మహిళ నాయకురాలు వరలక్ష్మి, నాగలక్ష్మి, రాణమ్మ, రేవతి, భానుమతి, జయచంద్ర నాయుడు, విజయ్‌కుమార్, బాబునాయుడు, కుమారు, దేవా, పార్టీ కార్యాలయ మేనేజర్ యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ఆరణికి టీటీడీ ఎంప్లాయిస్ శుభాకాంక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టీటీడీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్ ఆధ్వర్యంలో సంఘ నేతలు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే నివాసంలో ఆయనను టిటిడి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘ నేతలు మర్యాదపూర్వకంగా కలిసి అర్చకులచే వేద ఆశీర్వాదం చేసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. టిటిడి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్, పెద్దలు మదన్ మోహన్, చిన్నంగారి సూరి బాబు, ఉపాధ్యక్షులు సునీల్ కుమార్ యాదవ్, ప్రధాన కార్యదర్శి శ్రీహరి, కోశాధికారి రేఖ, సభ్యులు వంకీపురం పవన్, మణికంఠ, గంట భరత్, అశోక్ కుమార్, విశ్వనాథం, ప్రియవర్ధన్ బాబు, ధరణి కుమార్, గోపి కుమార్ రెడ్డి, ఈశ్వర్, వెంకటేష్, అంకయ్య, ఈశ్వర్ నాయక్, సింగర బాబు, మస్తాన్ రావు, హరిహారన్, నాగరాజు, కళ్యాణకట్ట, ట్రాన్స్పోర్ట్, డెఫ్ అండ్ డమ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఎమ్మెల్యేని సత్కరించిన వారిలో ఉన్నారు.

## మఠాల పేరుతో సాగించిన ముఠా స్కాం బహిర్గతం చేస్తాం

- తిరుమలలో జరిగిన అవినీతిని కూటమి అధినేతల దృష్టికి తీసుకెళ్తాం
- భక్తులకు తక్కువ ధరలకు వసతి కల్పిస్తాం
- జనసేన నేత కిరణ్ రాయల్




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుమల కొండపై వైసీపీ ప్రభుత్వ హయాంలో ధర్మారెడ్డి పాలనలో శారదా పీఠం తోసహా మరో 32 మఠాల ద్వారా అవినీతి కుంభకోణాన్ని బహిర్గతం చేస్తామని జనసేన పార్టీ నేతలు అన్నారు. తిరుమలలో జరుగుతున్న దోపిడీపై గురువారం ఓ ప్రైవేటు హెూటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జనసేన నేతలు, కిరణ్ రాయల్ మాట్లాడారు. టిటిడి వసతి గృహాలలో గదులు లేవని కావాలంటే మఠాల కెళ్ళమని ఎంప్లాయిస్ ద్వారానే మఠాల వ్యాపారాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిస్తూ అధిక మొత్తంలో భక్తుల నుంచి ధనాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. గత వైసిపి ఐదు సంవత్సరాల పాలనలో తిరుమలలో అన్ని శాఖలు అవినీతిమయములు కురుపు పోయాయన్నారు. ఈ అవినీతి వ్యాసరాజ మఠం కేంద్రంగా దోపిడీ జరుగుతోందన్నారు. ఈ స్కామ్ లో నెలకు 70 నుంచి 80 లక్షల వరకు వసూలు చేసి దోచుకుంటున్నారని ఆరోపించారు. దోచుకున్న వాటిలో పోలీసులకు నాయకులకు అధికారులకు వాటాలు వేసుకుని పంచుకుంటున్నారని చెప్పారు. తిరుమలలో మఠాలు కేంద్రంగా అసాంఘిక కేంద్రాలుగా మారి అవకాశం ఉందన్నారు. విశాఖ శారద పీఠంలో సెల్లర్లో రహస్య గదుల నుండి నిర్మించుకొని ఉన్నారన్నారు. 2004లో కొండపై నాలుగు మఠాలు మాత్రమే ఉండేవన్నారు. ఈ ముఠాల వెనుక ఇద్దరు ప్రధాన సూత్రధారులు ఉన్నారన్నారు. వీటిపై టీటీడీ ఈవో, ఎస్పీ లను కలసి జరిగిన అవినీతి, అక్రమాలను గత కుంభకోణాలను వివరిస్తూ బయటపెడతామన్నారు. కార్పొరేషన్ ఉప మేయర్ అభినయ్ రెడ్డి రాజీనామా బహిర్గతం ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. ఫేస్బుక్లో పెట్టిన మాత్రాన అది అందరికీ తెలియదన్నారు. టీటీడీకి సంబంధించిన అన్ని డిపార్ట్మెంట్లలో జరిగిన అవినీతి అక్రమాలకు జనసేన టిడిపి అధినేతల దృష్టికి తీసుకువెళతామన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు హేమ కుమార్, హరిప్రసాద్, లోకేష్, వినోద్, ప్రసాద్, హేమంత్, ఆది, పురుషోత్తం, సాయి జనసైనికులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

**సులూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ విద్యార్థులకు విద్యాసమాగ్రి కిట్ల పంపిణీ**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందించిన విద్యా కిట్లను సూళ్ళూరుపేట శాసనసభ్యులు డాక్టర్ నెలవల విజయ శ్రీ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. గురువారం స్థానిక మున్సిపాలిటీ పరిధిలో ఎల్ఏ.సాగరం లోతువానిగుంట హైస్కూల్ వద్ద విద్యార్థులకు కిట్లు పంపిణీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువు అనే ఆయుధంతో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించి ఎంతో ఎత్తుకు ఎదగాలని ఆమె విద్యార్థులకు సూచించారు. అలాగే విద్యార్థులకు బ్యాగు, పుస్తకాలు, జామెంట్రీ బాక్సులు, షూ బట్టలు అందజేశారు. అనంతరం హైస్కూల్





ప్రాంగణంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా విజయ శ్రీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చెట్లను పెంచడం ద్వారా పర్యావరణ పరి రక్షణకు పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఎంఈఓ మునిరత్నం, పేట జనసేన నియోజక వర్గ ఇన్చార్జి ఉయ్యాల ప్రవీణ్,టిడిపి యువ నాయకులు నెలవల రాజేష్, గూడూరు సుధీర్ రెడ్డి,తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్,మొండెం బాబు,వినుకొండ ధనంజయ,టిడిపి నాయకులు ఉపాధ్యాయులు గడదాసుల వెంకటేశ్వర్లు మొదలగు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను కలిసిన రమేష్

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** గం గాధర నెల్లూరు నియోజక వర్గ కాంగ్రెస్ ఇన్చార్జి రమేష్ బాబు హైదరాబాద్‌లో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నియోజక వర్గ పరిస్థితులు చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## శ్రీవారిని సేవలో పలువురు సినీ ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరుని పలువురు సినీ ప్రముఖు లు దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపి విరామ సమయంలో తెదేపా ఎమ్మెల్యేలు కళా వెంకట్రావు, ధర్మరాజు,ధూళిపాలి నరేంద్ర, డాక్టర్ బివి నాగేశ్వర్ రెడ్డిలు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.



## వైసీపీ ప్రభుత్వంలో చిత్ర పరిశ్రమ దయనియంగా మారింది

**- ప్రముఖ నిర్మాత ఎన్వీ ప్రసాద్**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** గత వైసిపి ప్రభుత్వంలో చిత్ర పరిశ్రమ దయనీయంగా మారిందని ప్రముఖ సినీ నిర్మాత ఎన్వి ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం జయశ్యామ్ థియేటర్ లోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో సినీపరిశ్రమలలోని వారిపై దాడులు జరిపి నిర్మాతలను ఆర్థికంగా ఇబ్బందులు పెట్టారన్నారు. గతంలో నిర్మాతలను చిత్రహింసలకు గురిచేశారు. పవన్ కళ్యాణ్ ను నిర్మాతలు కలిసిన తరువాత మాకు ధైర్యం వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వంలో సినీపరిశ్రమకు తిరిగి పూర్వవైభవం వస్తుందన్న నమ్మకం కలిగిందన్నారు. పవన్ కళ్యాణ్ గొప్ప వ్యక్తి..ప్రజా సేవ కోసం కళ్యాణ్ అంకితమయ్యారని చెప్పారు. పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో రాణిస్తుండడంపై సినీపరిశ్రమ కూడా ఎంతో సంతోషంగా ఉందని చెప్పారు. తమ సమస్యలన్నీ కూటమి ప్రభుత్వంలో తిరుతాయని ఆనందాన్ని వ్యక్తం చేశారు.



**కల్కి చిత్రం విజయం సంతోషకరం...**

ప్రముఖ సినిమా హీరో ప్రభాస్ నటించిన కల్కి చిత్రం భారీ విజయాన్ని సాధించడం సంతోషంగా ఉందని సినీ నిర్మాత ఎన్వి.ప్రసాద్ తెలిపారు. కల్కి సినిమాతో తెలుగు సినీ పరిశ్రమను తలెత్తుకునే స్థాయికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. గురువారం విడుదలైన అన్ని థియేటర్లలో విజయవంతంగా నడుస్తుండడం, ప్రేక్షకులు మరింత మక్కువతో ఆదరించడంతో కల్కి చిత్రం సంచలన విజయం సాధిస్తోందని పేర్కొన్నారు.

## వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో షష్టి పూజలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో షష్టి సందర్భంగా ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిరుధాన్యాల అధిక సాగుకు పరిశోధనలు దోహదపడుతాయి

## : డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ తిలక్ రాజ్ శర్మ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** చిరుధాన్య పంటల సాగు మన దేశవ్యాప్తంగా తక్కువగా ఉన్నప్పటికీ ఉత్పాదకత అధికంగానే ఉందిఅని, అది ఇంకా పెంచడానికి వ్యవసాయ పరిశోధనలు ఎంతగానో ఉపయోగ పడుతాయని డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ తిలక్ రాజ్ శర్మ తెలిపారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, భారత వ్యవసాయ పరిశోధన మండలి, జాతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్థ, అఖిల భారత చిరుధాన్యాలపై పరిశోధన సదస్సును గురువారం శ్రీవేంకటేశ్వర పశువైద్య కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ తిలక్ రాజ్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

దేశంలో ఆహార పద్ధతిలో భాగంగా చిరుధాన్యాలలో పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలు ఉత్పత్తిలో వ్యవసాయ శాస్త్రవేత్తలు కీలకమన్నారు. ఆరుతడి పంటలలో వర్షాభావ పరిస్థితుల ప్రాంతాలలో ఈ చిరుధాన్యాలు పండించడంలో మొక్కలకి పోషక విలువలుతో పాటు వ్యాధి నిరోధక శక్తిని తట్టుకొనే రకాల మొక్కలను, వంగడాలను పరిశోధకులు అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విశిష్ట అతిధిగా ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉపకులపతి, డా. శారద జయలక్ష్మి దేవి, ప్రధాన అథితిగా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డా. టి.ఆర్. శర్మ, గౌరవ అతిధిగా డా. ఎస్ కే. ప్రధాన్ అడిషనల్ డైరక్టర్ జనరల్, డైరక్టర్ ఆఫ్ రీసర్చ్ డా. పి.వి. సత్య నారాయణ హాజరై మాట్లాడారు. సజ్జ పంట దాదాపుగా 5000 సంవత్సరాలుగా సాగులో ఉన్న సాంప్రదాయ పంటగా ఉందని తెలియజేశారు. ప్రపంచ వ్యాప్తంగా సాగులో ఉన్న చిరు ధాన్యాలలో ఉత్పత్తి లో సగం సజ్జ పంట ఉన్నట్లు గణనాంకాల ద్వారా వెల్లడించారు. చిరు ధాన్య పంటలలో వంగడాలను అభివృద్ధి చేయడానికి వీలైన అన్ని శాస్త్రీయ పద్దతులను ఉపయోగించుకోవడం ద్వారా అధిక దిగుబడులను సాధించే అవకాశం కలుగుతుందని చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ లో ప్రతి జిల్లాలో ఒక్కొక్క రకం చిరు ధాన్య పంట సాంప్రదాయ పంటగా సాగులో ఉన్నట్లు తెలియజేశారు. ఐ కార్ సహకారంతో వ్యవసాయ విశ్వ విద్యాలయం లో నాలుగు పరిశోధన స్థానాలలో, చిరు ధాన్యాలపై పరిశోధనలు చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అనువైన చిరు ధాన్య రకాలను, సాగుకు అవసరమైన శాస్త్ర సాంకేతికను అందచేస్తున్నాయని తెలిపారు. ఆచార్య ఎన్.జి రంగ వ్యవసాయ విశ్వ విద్యాలయం విడుదల చేసిన చిరు ధాన్య రకాలు విస్తృతంగా ప్రాచుర్యం పొందినట్లు చెప్పారు. రైతు పంట ఉత్పత్తి సంఘాల ద్వారా చిరు ధాన్యాల పంటల ను విలువ జోడించే ప్రక్రియలు చేయడంలో వ్యవసాయ విశ్వ విద్యాలయం పురోగతి లో ఉందని సభనుద్దేశించి చెప్పారు. పోషకాహార భద్రత లో చిరుధాన్య పంటల పాత్ర అధికంగా ఉందని, కోవిడ్-19 తరువాత చిరు ధాన్య ఆహారం పైన అవగాహన పెరిగినట్లు చెప్పారు. రాగి పంట అధిక ఉత్పత్తి వచ్చిన సమయంలో చిత్తూర్ జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చిరు ధాన్య పంటలను కొనుగోలు చేసి రేషన్ షాప్ ల ద్వారా ప్రజలకు సరఫరా చేసినట్లు చెప్పారు. తద్వారా రైతుల పంటకు కూడా మద్దతు ధర కల్పించినట్లు తెలియ పరిచారు. చిరు ధాన్యాల ను ఉత్పత్తి చేయడంతో పాటు తగిన విధముగా విలువ జోడించి అనువైన మార్కెటింగ్ విధానంలో అభ్యుదయ రైతులు పారిశ్రామిక వేత్తగా ఎదుగుతున్నారు అని చెప్పారు. చిరు ధాన్యాల ను ప్రజా పంపిణీ వ్యవస్థ లో భాగంగా చేయడం ద్వారా సాగు విస్తీర్ణం పెరగడానికి తద్వారా ఉత్పాదక పెరిగేందుకు దోహదం అవుతుందన్నారు. చిరు ధాన్యాల ఉత్పత్తి సాధించినప్పటికీ పోషక ఆహార భద్రత సాధించాల్సిన ఆవశ్యకత ఉందని తెలియచేసారు. చిరు ధాన్యాలలో ఉత్పాదకత పెంచితే చిరు ధాన్య సాగు లాభదాకాయం అవుతుందని చెప్పారు. 1947 సంవత్సరానికి 20 మిలియన్ టన్నుల చిరు ధాన్య లభ్యత అవసరం పడుతుందని, ఎగుమతి కి 35-40 మిలియన్ టన్నుల చిరుధాన్యాల ఉత్పత్తి అవసరం ఉందని వివరించారు. జన్యు పరిశోధన ద్వారా అధిక పోషకాలు ఇవ్వగలిగే జన్యు లక్షణాలు గుర్తించి, వాటిని నూతన పంట వంగడాలను తయారీలో ఉపయోగించ వచ్చని చెప్పారు. ఉత్తరాంధ్ర రైతాంగం చిరుధాన్యాల విలువ ఆధారిత ఉత్పత్తులను తయారీలో ముందంజలో ఉన్నారని తెలిపారు. చిరు ధాన్య పంటలలో అధిక సామర్థ్యం కల రకాలను రుపొంచించుటకు అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఈ రెండు రోజుల సమావేశంలో చిరు ధాన్య ఉత్పత్తి పెంపొందించే పరిశోధనలతో పాటు, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీకి, పోషకాల పెంపుదలకు, ఎగుమతులకు వీలుగా చిరు ధాన్యాల ను ముందుకు తీసుకు వెళ్లే ప్రణాళికలు చర్చించే వీలు ఉందని చెప్పారు. చిరు ధాన్యాలలో ఉత్తరాంధ్ర రైతాంగం విత్తనోత్పత్తి చేపడుతున్నట్లు తెలిపారు, వ్యవసాయ విశ్వ విద్యాలయం వివిధ కార్యక్రమాల ద్వారా చిరు ధాన్యాల సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా చిరుధాన్య పరిశోధనలో నిమగ్నమైన 220 మంది శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, శ్రీవెంకటేశ్వర వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.ఎం.వ్.రమణ, వారి సిబ్బంది పాల్గొన్నారు.




# రైతే రాజు అనే నినాదంతో ముందుకు

**- రైతులకు వారం రోజుల్లో అన్నదాత సుఖీభవ అమౌంట్**

**- రైన్ గన్ లతో పంటలను కాపాడిన ఘనత చంద్రబాబుదే**

**- వేరుశెనెగ విత్తనాల పంపిణీలో ఎమ్మెల్యే పులివర్తి నాని**

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రైతే రాజు అనే నినాదంతో ముందుకెళుతుందని, ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 20వేల రూపాయలు వారం రోజులలో అకౌంట్లో జమవుతుందని చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని అన్నారు. చంద్రగిరి పట్టణం రెండవ సెగ్మెంట్లోని రైతు భరోసా కేంద్రంలో గురువారం రైతులకు వేరుసెనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి రైతుకి అన్నదాత సుఖీభవ పథకం వర్తించాలని, ఆ విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకొని, ప్రజా సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్నామన్నారు. 2014 - 19 కాలంలో వర్షాభావ పరిస్థితుల్లో తక్కువగా ఉండడంతో రైన్ గన్ ల ద్వారా పంటలకు నీటి సదుపాయాన్ని కల్పించి పంటలను ఎండిపోకుండా చూసిన ఘనత నారా చంద్రబాబు నాయుడుదే నన్నారు. అధికారుల సైతం నిధులు లేవనే సాకుతో అభివృద్ధి పనులు ఆపవద్దని, గ్రామాల్లో సీజన్ వ్యాధులు మొదలయ్యే అవకాశం ఉందని, పాగింగ్, క్లినింగ్ చేసి ఎలాంటి రోగాలు ప్రబలకుండా చూడాలన్నారు. ఒకటవ తేదీ నియోజకవర్గ వ్యాప్తంగా పెన్షన్ పంపిణీలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను దగ్గర ఉంచి అధికారులు పెన్షన్ పంపిణీ చేయాలని ఆయన ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారంగా ప్రజాప్రతినిధులు వచ్చిన మాకేం ఇబ్బంది లేదని, కచ్చితంగా మా కార్యకర్తలు ఉండేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జడ్పిటిసి యుగంధర్ రెడ్డి, సర్పంచ్ రూపా రామ్మూర్తి, టిడిపి మండల అధ్యక్షుడు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, మాజీ ఎంపీటీసీ సభ్యులు గౌస్ బాషా, టిడిపి నాయకులు హేమాంబరధరరావు, కుమార్ రాజారెడ్డి, మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, కాపువీధి సునీల్, బెల్లంకొండ రమేష్, జిల్లా వ్యవసాయాధికారి ప్రసాద్ రావు, వ్యవసాయాధికారి విజయ భాస్కర్ పలువురు వ్యవసాయ అధికారులు, రైతు భరోసా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.



# శివయ్య సేవలో టీడీపీ నేత నరేంద్ర

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గం ఎమ్మెల్యే దూళిపాల నరేంద్ర కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక రాహు కేతు పూజ శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేకంగా దర్శనం చేయించారు. శ్రీమృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద దూళిపాల నరేంద్ర కుటుంబ సభ్యులనుఆలయ వేదపండితులు వేదమంత్రాలతో ప్రత్యేకంగా ఆశీర్వదించారు.



# శ్రీమేధా గురు దక్షిణామూర్తికి అభిషేకం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం శ్రీ మేధా గురు దక్షిణామూర్తికి గురువారం సందర్భంగా దక్షిణామూర్తి స్వామికి ఆలయ అర్చకులు కరుణాకరన్ గురుకుల్ గురు దక్షిణమూర్తి స్వామి సన్నిధానం వద్ద కలశ ప్రతిష్ట ఏర్పాటు చేసి వినాయకుని పూజ, కలిశ పూజ పలు వైదిక క్రతువులను వైభవంగా నిర్వహించి కర్పూర హారతులు ఇచ్చారు. అనంతరం శ్రీగురు దక్షిణామూర్తి స్వామికి పాలు, పెరుగు, పంచామృతం, చందనం, నారికేళ్ల జలాలతో స్వామికి వైభవంగా అభిషేకం నిర్వహించారు. తదుపరి దక్షిణామూర్తి స్వామికి పలు రకాల సుగంధ పరిమళ పుష్పాలు. స్వర్ణ ఆభరణాలతో శ్రీ మేధా గురు దక్షిణామూర్తి స్వామి వారిని శోభమ యంగా అలంకరించి విశేష పూజలు ధూప దీప నైవే ద్యాలు సమర్పించారు. వేద మంత్రాలు మధ్య స్వామివారికి 108 దీపాలు పర్వత హారతి,చక్ర హారతి కుంభ హారతి మహా మంగళ హారతులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.



# స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరండి - సేవ చేయండి

**- స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ టి.రమేష్ బాబు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరి, సేవాభావం, దేశభక్తి కలిగి, సమాజ సేవ చేయాలని జిల్లా కార్యాలయ కమీషనర్ టి. రమేష్ బాబు పిలుపు నిచ్చారు. శ్రీకాళహస్తిలోని ఆర్ పి బి ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమ ప్రాధాన్యతను తెలిపే వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ విద్యాశాఖ ఉన్నత పాఠశాల కమీషనర్, జిల్లా విద్యాశాఖ అధికారి వి. శేఖర్ ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలో స్కౌట్ గైడ్, కళాశాలలో రోవర్, రేంజర్ యూనిట్లను ప్రారంభించాలన్నారు. విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమం ఎంతగానో దోహదం పడుతుందన్నారు. అందుకోసం పాఠశాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు స్కౌట్ మాస్టర్లు గైడ్ కెప్టెన్లుగా శిక్షణ తీసుకోవాలని, విద్యార్థుల్లో క్రమశిక్షణ సేవా భావం, దేశభక్తి వంటి ఉన్నత విలువలు పెంపుందేందుకు కృషి చేయాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి మాట్లాడుతూ స్కౌట్స్, గైడ్స్ శిక్షణ ద్వారా విద్యార్థులకు సేవాభావంతో పాటు క్రమశిక్షణ కూడా పెంపొంది, వారి ఉజ్వల భవిష్యత్తుకు దోహద పడుతుందన్నారు. ప్రస్తుతం సమాజ సేవలో తరిస్తున్న స్కౌట్స్ అండ్ గైడ్స్ లను ఆమె అభినందించారు. అనంతరం పెట్రోల్ లీడర్ శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ చైర్మన్ ఎస్.కె అజారుద్దీన్. ధనుష్, గైడ్ కెప్టెన్లు సులోచన పద్మావతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ వాహనాలు పార్కింగ్‌లతో శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో రోగులకు అవస్థలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద ప్రైవేటు అంబు లెన్సులు అడ్డదిడ్డంగా పార్కింగ్ చేయడంతో రోగులకు అవస్థలు పడుతున్నారు. ఆర్టీసీ బస్టాండ్ వైపు నుండి అలాగే చెంచులక్ష్మి కాలనీ వైపు నుండి ద్విచక్ర వాహనంలో వచ్చే రోగులకు ఈ అంబులెన్సులు అడ్డుగా ఉండడంతో ఆసుపత్రి లోపలి నుండి వచ్చే వాహనాలు కనబడకపోవడంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గత కొన్ని రోజులుగా సమస్య రోగులను వెంటాడుతున్నా. ఆసుపత్రి సిబ్బంది పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ విషయమై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పలువురు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## చినబాబుకు సత్కారం



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చిన బాబును గురువారం వెదురుకుప్పం మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసి సత్కరించారు. నగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ విజయానికి చేదోడు వాదోడుగా నిలిచి కృషిచేసిన చినబాబును సత్కరించినట్లు వారు పేర్కొన్నారు. చినబాబును సత్కరించిన వారిలో గంగాధర నెల్లూరు టిఎన్టియుసి అధ్యక్షుడు గాలి బాబు నాయుడు, నియోజకవర్గ బీసీ ఉపాధ్యక్షులు, శివరాం యాదవ్, సోమశేఖర్ పెల్లి, మోహన్ యాదవ్‌లు ఉన్నారు

## ఘనంగా నేను బడికి పోతా కార్యక్రమం



**పలమనేరు, మేజర్ న్యూస్:** జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల పలమనేరు నందు నేను బడికి పోతా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పట్టణం నందు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఉర్దూ ఉన్నత పాఠశాలలో సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నేను బడికి పోతా కార్యక్రమ అజెండాను అందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 6 నుంచి 14 సంవత్సరాల వయసు కలిగిన పిల్లలందరూ బడిలోనే ఉండాలని ఏఎల్ఎస్ కో ఆర్డినేటర్ అజయ్ కుమార్ తెలియజేశారు.పలమనేరు మండల విద్యాశాఖాధికారి 2 బాలసుందరం మాట్లాడుతూ... మండల పరిధిలో ముస్లిం మైనారిటీ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న విద్యా సామగ్రి, స్కాలర్ షిప్ గురించి వివరిస్తూ వీటిని అర్హత కలిగిన ప్రతి విద్యార్థి పాఠశాలకు వచ్చి వినియోగించుకోవాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ... ఉర్దూ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.సిఆర్పీ జాయింట్ సెక్రటరీ ఏ మునాఫ్ మాట్లాడుతూ... పట్టణంలో ఏ ఒక్క విద్యార్థి విద్యకు దూరం కాకుండా చూసేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉర్దూ సీఆర్ సి పరిధిలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మేజర్ పంచాయతీ బాలాజీ కాలనీ వద్ద వెలిసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకం, హోమం, సాయి వ్రతం, కుంకుమార్చనలు,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించిన భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాంశెట్టి రాజశేఖర్, ఉప కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ర్యాంకులతో శ్రీకాళహస్తి ఎంజిఎం జూనియర్ కాలేజీ ప్రభంజనం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** 2024 సంవత్సరంలో మే నెలలో జరిగిన ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్ష ఫలితాలలో శ్రీకాళహస్తి ఎంజిఎం జూనియర్ కాలేజీ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం విద్యాసంస్థల డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ ఎంజీఎం జూనియర్ కాలేజీలో చదువుతున్న ఎంపీసీ విభాగంలో ఎం.బేబీ శ్రీ 467/470 సాధించి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. అలాగే ఎం వెంకటాద్రి 465/470గాను కుమార్‌రెడ్డి వాసవి 464/470కి ఎస్.మానస 464/470 ఎస్.సాయిప్రణవి 464/470 బి.సౌమ్య, చందన 464/470 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో బిందు మాధవి 433/ 440 మార్కులు సాధించి శ్రీకాళహస్తి పట్నంలో ప్రథమ స్థానంలో సాధించిందికె నవీన 431/ 440 ఎం.పూజిత 427/440 గాను 424/440 మార్కులు సాధించారు. గతంలో కూడా శ్రీకాళహస్తిలో ఎన్నో మార్లు ప్రథమ స్థానంలో నిలిచింది అని అలాగే ఎంసెట్లో ఎంపీసీ విభాగంలో ఏ.వినయ్ 1059వ ర్యాంకు ఎస్ భార్గవి 18943 ర్యాంకులు సాధించారని బైపిసి విభాగంలో డి.మునిచిత్ర 3824 ర్యాంకు 8503 వర్యాంకులు సాధించారని తెలిపారు. అధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కాలేజీ ప్రాంగణంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వి ఎస్ రత్నం మహదేవన్ కళాశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మా పాలనలో చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

**- వేరుశనగ విత్తనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**
**- ప్రజలు మెచ్చేలా అభివృద్ధిలో చరిత్ర సృష్టిస్తా**
**- ఎమ్మెల్యే పులివర్తి నాని**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** నాలుగు సంవత్సరాలలో చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపుత నని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు.గంగిరెడ్డిపల్లి సచివాలయంలో సబ్సిడీ విత్తనాలను గురువారం ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగారైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూనాడు రామారావు చెప్పిన బాటలో నేడు మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పైనిస్తాడని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో రైతులు దేవుళ్ళుగా పాలన అందిస్తాడని అన్నారు. ప్రతి ఒక్క రైతురైతులు వేరుశెనగ విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అధికారులందరూ ఒకె కుటుంబ సభ్యులుగా భావించి అభివృద్ధికి ముందుకు సాగాలని తెలిపారు.ముఖ్యంగా మహిళ అధికారులు ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి లేదా సతీమణి సుధా రెడ్డి దృష్టికితీసుకుని రావాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులందరూ చొరవ చూపాలని కోరారు.కరువు సమయంలో రెయిన్ గన్స్‌తో పంటలను కాపాడిన ఘనత చంద్రబాబుకే దక్కిందన్నారు. అగ్రహారం కూడలి నుంచి రాయలచెరువు కట్టవరకురోడ్డు విస్తరణ పనులను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల మండల అగ్రికల్చర్ అధికారి స్రవంతి,మండల పార్టీ ప్రెసిడెంట్ మేకల తిరుమలరెడ్డి, మండల సీనియర్ నాయకుడు జనార్ధన్ చౌదరి, మాధవయ్య, సురేందర్ నాయుడు, కోరా హరి నాయుడు, సుబ్రహ్మణ్యం యాదవ్, కొట్టే నరసింహారెడ్డి, ముని రామిరెడ్డి, రంజిత్, మాజీ సర్పంచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి



**- మాజీ ఎమ్మెల్యే ఎం ఎస్ బాబు**

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా మాజీ ఎమ్మెల్యే ఎం ఎస్ బాబు తెలిపారు. గురువారం ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలమ్మను హైదరాబాద్ లోని లోటస్ పాండ్ నందు నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తామని ఇందులో భాగంగానే చిత్తూరు జిల్లా నూతన కమిటీ నియామకంపై షర్మిలతో మంతనాలు చేసామన్నారు. ఈ సందర్భంగా ఆమె పార్టీని మరింతగా బలోపేతం చేయడానికి ఎం ఎస్ బాబు కృషి చేయాలని రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంటుందని తెలిపారు. కష్టపడి పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీలో మంచి భవిష్యత్తు ఉంటుందని షర్మిలమ్మ తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం ఎల్ ఏ ఎమ్మెస్ బాబుతో పాటు తవణంపల్లి ఎంపీపీ పుణ్య సముద్రం రవి, బిసి నాయకులు లక్ష్మీ ప్రసన్న , యాదమరి మండలం సీనియర్ నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మె విరమించిన "ద్రావిడ" తాత్కాలిక ఉద్యోగులు

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** ద్రావిడ విశ్వావిద్యాలయ తాత్కాలిక ఉద్యోగులకు గత 11 నెలలుగా జీతాలు లేకపోవడంతో రెండు నెలలుగా వర్సిటీ పరిపాలన భవనం ముందుకు బైటాయించి నిరసన చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం రెండు రోజుల పర్యటనలో భాగంగా బహిరంగ సభలో ద్రావిడ తాత్కాలిక ఉద్యోగులకు 6 నెలల జీతాలు ప్రస్తుతం అందిస్తున్నామని.. అందుకు సంబంధించి అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. దీంతో వర్సిటీ తాత్కాలిక ఉద్యోగులు ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. గురువారం తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎం ఎల్ సి కంచెర్ల శ్రీకాంత్ వర్సిటీ తాత్కాలిక ఉద్యోగులతో చర్చించారు. ముఖ్యమంత్రి వర్సిటీ తాత్కాలిక ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేస్తారని... వర్సిటీని ప్రక్షాళన చేసి వర్సిటీ అభివృద్ధి చేస్తారని తెలిపారు. వర్సిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ఒక కమిటీ ని సైతం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగులు వెంటనే తమ విధుల్లోకి చేరాలని ఆదేశించారు.



**థాంక్యూ సీఎం సార్...**

ద్రావిడ తాత్కాలిక ఉద్యోగుల సమస్యల పట్ల స్వయానా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభలో ప్రస్థావినిసదం పట్ల తాత్కాలిక ఉద్యోగులు " థాంక్యూ సి ఎం సార్ " అంటూ నినాదాలు చేశారు. అదేవిధంగా తమ సమస్యల పట్ల పరిష్కారానికి నిత్యం కృషి చేసిన ఎం ఎల్ సి కంచెర్ల శ్రీకాంత్, తెలుగు దేశం పార్టీ నాయకులకు ధన్యవాదములు తెలిపారు. ఇకనైనా వర్సిటీలో తమ సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కారం అవుతుందని ఆశభావం వ్యక్తం చేస్తూ.. శుక్రవారం నుండి యాదవిధిగా తమ విధులకు హాజరువుతున్నట్లు తెలిపారు.

## 117 జీవో రద్దు చేయాలి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** విద్యావ్యవస్థకు గొడ్డలిపెట్టుగా ఉన్న జీవో నెంబరు 117 ను ప్రభుత్వం వెంటనే రద్దుచేసి విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎస్టీయూ మండల శాఖ అధ్యక్షులు బాబు రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థకు గొడ్డలిపెట్టుగా ఉన్న 117 జీవోను ప్రభుత్వం వెంటనే రద్దుచేసి విద్యా వ్యవస్థను బలోపేతం చేసి ప్రాథమిక పాఠశాల వ్యవస్థను రక్షించాలన్నారు. ఉన్నత పాఠశాలల్లో సమాంతరంగా తెలుగు మాధ్యమాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్టియు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాబు రెడ్డి, గురుప్రసాద్ మాట్లాడుతూ మండలంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషిచేస్తామన్నారు. మండలంలో ఎస్టియు ఉపాధ్యాయ సంఘం మరింత పటిష్ట పరచి జిల్లాలో మొదటి స్థానంలో నిలబెట్టేందుకు కృషిచేస్తామని కూడా వారు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్టియు పుంగనూరు డివిజనల్ కన్వీనర్ నారాయణస్వామి, ఆర్థిక కార్యదర్శి శివప్రసాద్, రాష్ట్ర కౌన్సిలర్ అంజాద్ అలీఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, నాగరాజ, జిల్లా కౌన్సిలర్లు లక్ష్మీపతి,బాలాజీ, మహేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, రెడ్డి రమేష్ హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్‌గా మొక్కలు చంద్రశేఖర్ రెడ్డి

- రెండోసారి ఎంపికైన ఎంసీఆర్ - పలువురి అభినందనలు



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ ట్రస్ట్‌బోర్డ్ చైర్మన్‌గా చంద్రగిరి తెలుగుదేశం పార్టీ నాయకుడు మొక్కల చంద్రశేఖర్ రెడ్డిని ఎమ్మెల్యే పులివర్తి నాని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆయన పేరును ఎమ్మెల్యే పులివర్తి నాని అధికారులకు సిఫార్సు చేశారు. చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కష్టపడాలని, భక్తులకు మెరుగైన సేవలు అందించాలని పులివర్తి నాని నూతనంగా చైర్మన్ గా ఎంపికైన మొక్కల చంద్రశేఖర్ రెడ్డిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్‌గా ఎంపికైన మొక్కల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ పున నిర్మాణ పనులు తొందరలో పూర్తి చేస్తామని తెలిపారు. భక్తులకు మెరుగైన సేవలు అందించి, అమ్మవారి ప్రతిష్టతను దిశ దిశలా చాటుతామని ఆయన తెలియజేశారు. ప్రతి శుక్రవారం అమ్మవారి ఆలయంలో అన్నదాన ఏర్పాటు చేస్తామని ఆయన తెలియజేశారు. నూతనంగా ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ హా ఎంపికైన మొక్కల చంద్రశేఖర్ రెడ్డిని పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు అభినందించారు. ఆయనను అభినందించిన వారిలో సీనియర్ పార్టీ నాయకులు కుమార్ రాజారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు గౌస్ బాషా, చంద్రగిరి మండల టిడిపి అధ్యక్షుడు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, చంద్రగిరి పట్టణ అధ్యక్షులు కాపు వీధి సునీల్, కాపువీధి తులసీనాథ్, డిస్ గోపి, శంకర్ తదితరులు ఉన్నారు.

## ప్రతి విద్యార్థి ప్రభుత్వ బడులలో చేర్పించండి



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** బడిఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని, చదువుకునే వయసులో ఎవరు పనికి వెళ్లరాదని, పిల్లలందరూ చదువుకొని తమ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఎంఈఓ లు లలితకుమారి, బాస్కర్ బాబు వెల్లడించారు. గ్రామాల్లో ప్రజలకు అవగాహన తెలియజేస్తూ బడి ఈడు పిల్లలచే ర్యాలీలు నిర్వహించడం జరిగింది. చిన్నరామాపురం, కూచివారిపల్లె, బూడిదగట్టుపల్లి, మూలపల్లి గ్రామాలలో ర్యాలీలు నిర్వహించి ప్రతి బిడ్డ బడిలో చేరాలని గ్రామాలలో అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదన్ మోహన్, ఉపాధ్యాయులు ప్రభాకర్ రావు, పీరయ్య, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శైలశ్రీ, రాజేంద్ర బాబు, ధనంజయ, శ్రీరాములు, చెంచయ్య,ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ భరద్వాజ, సి ఆర్ పి రమేష్, టిడిపి నాయకులు ముని చంద్ర, సురేంద్ర నాయుడు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డయేరియా రోగులకు మెరుగైన వైద్యం అందివ్వండి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** అతిసార డయేరియా వ్యాధి బారిన పడి శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని డీసీహెచ్ ఎస్ మురళీకృష్ణ వైద్యాధికారులను ఆదేశించారు. డీసీహెచ్ ఎస్ మురళీకృష్ణ గురువారం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిని సందర్శించారు. తూర్పు మండలాల్లో అతిసార వ్యాధి ప్రబలుతున్న నేపథ్యంలో ఏరియా ఆసు పత్రిలోని ఐడీహెచ్ వార్డును పరిశీలించి రోగులను ఆయన పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్యం, సౌకర్యాలపై ఆరా తీశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఆర్ఎంవో డాక్టర్ మధు, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు డ్రమ్ములు, తార్పాలిన్ పంపిణీ



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గంలో గురువారం కుప్పం ఎంపిడిఒ ఆఫీస్ నందు చిత్తూరు కలెక్టర్ ,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ , టీడీపీ కుప్పం నియోజకవర్గం కార్యకర్తల సంక్షేమ సంగం కన్వినర్ డీ. ఎస్ త్రిలోక్ భార్య అనిమిగానిపల్లి 6వ వార్డ్ ఇంచార్జి భాగ్యలక్ష్మి తరుపున జెడ్ బిఎన్ ఎఫ్ ఎస్సి రైతులకు ప్రకృతి వ్యవసాయం కొరకు రైతులకు డ్రమ్ములు మరియు టార్పాలయన్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర పాండు, మాజీ ఎంపీటీసీ తిమ్మరాయప్ప, మురళి, గంగప్ప, అప్పయ్య మొదలగువారు పాల్గొనడం జరిగింది.

## కాణిపాకం గణనాథుని సేవలో మాజీ మంత్రి కళ వెంకట్రావు



**ఐరాల, మేజర్ న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారిని ఆంధ్ర రాష్ట్ర మాజీ మంత్రి విజయపురం చీపురుపల్లి శాసన సభ్యులు కిమిడి కళ వెంకట్రావు, కుటుంబ సమేతంగా గురువారం దర్శించుకున్నారు. స్వామి వారి సందర్శ నార్ధం విచ్చేసిన వారికి అలయ సంప్రదాయ ప్రకారం ఆలయటెంపుల్ ఇన్ స్పెక్టర్ రమేష్ ,ఆలయ అర్చకులు, వేదపండితులు రాజగోపురం వద్ద స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు,అభిషేకం నిర్వహించారు.తరువాత వారికి ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితులు చే అశ్వరచన చేసిన తరువాత ,ఆలయ టెంపుల్ ఇన్ స్పెక్టర్ రమేష్ చేతులు మీదగా స్వామి వారి తీర్ధ ప్రసాదాలు,చిత్ర పటాలు ,పట్టు వస్త్రాలు అందజేశారు.

# ఘనంగా ముగిసిన నిరంతర వైద్య విద్య

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్‌వి వైద్య కళాశాలలో మూడు రోజులు పాటు అధ్యాపకులకు భారత వైద్య విధాన మండలి నూతన అధ్యాయన విధానాల వర్క్ షాప్ గురువారంతో ఘనంగా ముగిసింది. నిరంతర వైద్య విద్యలో భాగంగా నూతన బోధనా విధానాలు, వైద్య విద్యార్థులకు నిర్వహించే పరీక్షల్లోని పలు అంశాలపై వైద్య అధ్యాపకుల సిబ్బందికి శిక్షణపై చర్చ జరిగింది. ఇందులో సుమారు 40 మంది వివిధ విభాగాలకు సంబంధించిన వైద్య అధ్యాపకులు పాల్గొని వైద్య విద్యార్థులకు మెలుకువలు బోధించారు. ఈ కార్యక్రమన్ని ఎస్వి వైద్య కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ పిఏ చంద్రశేఖరన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. భారత వైద్య మండలి, డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వ విద్యాలయం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు వైద్య అధ్యాపకులకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల మెరుగైన వైద్యం వైద్య విద్యను అందించవచ్చునన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఇక నిరంతరం ఎస్ వి వైద్య కళాశాలలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో సీఎంసీ వైద్య కళాశాల పరిశీలకులు డా.సతీష్‌కుమార్, వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ (అడ్మినిస్ట్రేషన్) డా.వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ డా.సునీత, మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్ నోడల్ అధికారి డా.కిరీటి, డా.ప్రతిభాస్రవంతి, డా.ఉమాదేవి, డాఫాహీమ్ పాల్గొన్నారు.

## శ్రీసిటీలో పరిశ్రమల ఉద్యోగుల భవిష్యనిధి, బీమా సేవలపై అవగాహన

**శ్రీసిటీ, మేజర్‌న్యూస్:** ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ), ఉద్యోగుల రాష్ట్ర భీమా పథకం (ఈఎస్ఐసి) సంయుక్త ఆధ్వర్యంలో 'నిధి ఆప్కే నికత్ 2.0' పేరిట శ్రీసిటీ వాణిజ్య కేంద్రంలో గురువారం ఉద్యోగుల భవిష్యనిధి,భీమా సేవలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈపీఎఫ్ఓ తిరుపతి జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ప్రేమలాల్, ఈఎస్ఐసి తిరుపతి బ్రాంచి మేనేజర్ సి.నాగమణి సదస్సులో పాల్గొని పై అంశాలపై సవివరంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి వివిధ కంపెనీలకు చెందిన సుమారు 100 మంది మానవ వనరుల ప్రతినిధులు (హెచ్ఆర్ లు) హాజరయ్యారు.చర్చల సందర్భంగా అధికారులు ఈపీఎఫ్ఓ పరంగా ప్రభుత్వం చేపడుతున్న వివిధ చర్యల సమగ్ర సమాచారాన్ని అందించారు.ఈ-నామినేషన్, యుఏఎన్ యాక్టివేషన్,కెవైసి అప్‌డేటింగ్, బ్యాంక్ ఆధార్ సీడింగ్,ఆన్‌లైన్ ఈసీఆర్ ఫైలింగ్,ఎంప్లాయీస్ డిపాజిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ పథకం, ఉద్యోగుల పెన్షన్ పథకాలకు సంబంధించి ఉద్యోగులు లేవనెత్తిన అనేక ప్రశ్నలకు సమాధానాల రూపంలో వారి సందేహాలను నివృత్తి చేశారు. పై పథకాల పలు ప్రయోజనాలను వివరించారు.ఈ కార్యక్రమం నిర్వహణ పట్ల శ్రీసిటీ హెచ్ఆర్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వి.శివ కుమార్ రెడ్డి ఈపిఎఫ్ఓ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.జ్ఞానాన్ని పెంపొందించడానికి,పరస్పర సమాచార మార్పిడికి ఇది ఒక అద్భుతమైన వేదికగా ఆయన పేర్కొన్నారు.పై అంశాలకు సంబంధించి ఎంప్లాయర్, ఉద్యోగి ఫిర్యాదులను పరిష్కరించడానికి శ్రీసిటీలో ఒక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈపీఎఫ్ఓ, ఈఎస్ఐసి సేవల పట్ల మరింత అవగాహన పెంచుకోవడానికి ఈ సదస్సు ఎంతో ఉపయోగకరంగా ఉందంటూ కార్యక్రమంలో పాల్గొన్న హెచ్ఆర్ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. భవిష్యనిధి, ఉద్యోగుల బీమా పథకాలను సులువుగా అమలు చేసేందుకు, వాటిలో తలెత్తే సమస్యలను పరిష్కరించుకోవడానికి తీసుకోవలసిన జాగ్రత్తలను అధికారులు చక్కగా వివరించారన్నారు.

# సాయి సుధా ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీసాయి సుధా క్రాంతి ఆసుపత్రి, సుధారాణి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం తిలక్ రోడ్ లోని సాయి సుధా ఆసుపత్రి నందు గ్లూకోమా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 50 మందికి పైగా ఉచిత కంటి పరీ



క్షలు నిర్వహించి సలహాలు సూచనలు ఇచ్చారు. డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ మధుమేహం ఉన్న వారిలో గ్లకోమా అనే నీటి కాసుల వ్యాధి వస్తుందన్నారు. ఇలాంటప్పుడు రక్తంలో చెక్కర స్థాయిలు రెటీనాలోని రక్తనాళాలను దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. రెటీనా అనేది కంటి లోపల భాగంలో కాంతి సెన్సిటివ్ భాగం, డయాబెటిక్ రెటీనోపతి ప్రారంభ దశలో దృష్టి సాధారణంగా ప్రభావితం కాదన్నారు. రెటీనో పతి అభివృద్ధి చెందుతున్నప్పుడు దృష్టి ప్రభావితం కావచ్చుఅని, ఇలాంటి పరిస్థితిని చాలా కాలం పాటు నిర్లక్ష్యం చేస్తే పూర్తిగా దృష్టిని కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. డయాబెటిస్ ఉన్నవారు ప్రతి 3 నెలలకు ఒకసారి తప్పనిసరిగా గ్లకోమా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నట్లయితే, గ్లకోమా బారిన పడకుండా, కంటి చూపు కోల్పోకుండా కాపాడుకోవచ్చని ఆమె తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో హాస్పటల్ సిబ్బంది హిమ బిందు, చిట్టెమ్మ, మహేష్, సునీత పాల్గొన్నారు.

## ఐషర్‌ని ఢీకొన్న కారు : ముగ్గురికి గాయాలు

**గుడిపాల, మేజర్‌న్యూస్:** నరహరి పేట చెక్‌పోస్ట్ వద్ద గురువారం ఈచర్ వాహనాన్ని కారు ఢీకొని ముగ్గురు గాయపడ్డారు. స్థానిక పోలీసుల కథనం మేరకు కాంచీపురం నుంచి బెంగళూరు వెళ్తున్న కారు చిత్తూరు నుండి వేలూరుకి వెళ్తున్న ఐషర్‌ని ఢీకొంది. దీంతో కారులోని రాజేశ్వరి, కన్నన్, సౌందరి ముగ్గురికి గాయాలయ్యాయి. అక్కడే ఉన్న స్థానికుల సహకారంతో పోలీసులు గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కారుడ్రైవరు రాంగ్ రూట్లో వెళ్లడమే దీనికి ప్రధాన కారణంగా అక్కడున్న స్థానికులు చెబుతున్నారు. ఈ రహదారిలో వరుస ప్రమాదాలతో వాహనదారులు, మండల ప్రజలు రోడ్డుకు రావాలంటే భయపడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ప్రమాదాన్ని కట్టడి చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గుడిపాల పోలీసులు తెలిపారు.





## జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పుంగనూరు డివిజన్ మలేరియా యూనిట్ అధికారి గంగయ్య అన్నారు. మండలంలోని కోగిలేరు గ్రామపంచాయతీ బసవ రాజుకం డ్రిగ గ్రామంలో బాలిక భావన అనకు రెండు రోజుల క్రితం తిరుపతి లో డెంగ్యూ నిర్ధారణ అయింది. ఈ విషయం తెలుసుకున్న వైద్య సిబ్బంది గురువారం బసవరాజుకండ్రిగ గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని నీటితొట్టెలు, మురుగునీటి గుంతలు, మురుగునీటి కాలు వల్లో అబేట్ ద్రావణాన్ని పిచికారి చేయించారు. మంచినీటి ట్యాంకుల ను శుభ్రం చేసి క్లోరినేషన్ చేయించారు. ఈ సందర్భంగా డివిజన్ మలేరియా యూనిట్ అధికారి గంగయ్య మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోగులేరు గ్రామపంచాయతీ సర్పంచ్ రమేష్ బాబు, రాయలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంపీ హెచ్ఈఓ శ్రీనివాసులు, సూపర్‌వైజర్ గీతాంజలి, ఏఎన్ఎం సుజాత, ఆశావర్కర్ లలిత పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయం ఇతరరాష్ట్రాలకు ఆదర్శనీయం

**జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్**

**రైతులకు టార్పాలిన్, డ్రమ్‌ల పంపిణీ**

**కుప్పం ప్రాంతంలో అధిక శాతం సేంద్రీయ వ్యవసాయం చేస్తున్న రైతులు**

**కుప్పంలో పేదరికాన్ని రూపు మాపడమే సీఎం లక్ష్యం**

**మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చిన నాడే వారి కుటుంబం తద్వారా సమాజం బాగుపడుతుందని బలంగా నమ్మిన ముఖ్యమంత్రి... ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్**

**కుప్పం, మేజర్‌న్యూస్:** మన రాష్ట్రంలో అధిక శాతం రైతులు జీరో బడ్జెట్ న్యాచురల్ ఫార్మింగ్ (ప్రకృతి వ్యవసాయం) చేస్తున్నారని ఈ విధానం ఇతరరాష్ట్రాలకు ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. గురువారం కుప్పం ఎంపిడిఓ కార్యాలయంలో జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సంఘం ఆధ్వర్యంలో పిఎంఎజెఏవై పథకం క్రింద ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్‌సి రైతులకు వంద శాతం రాయితీపై 18ఐ24 అడుగుల టార్పాలిన్‌లు, ప్లాస్టిక్ డ్రమ్‌ల పంపిణీ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తో పాటు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ముఖ్య అతిధులుగా విచ్చేయగా జేసీ పి.శ్రీనివాసులు, సంబంధిత అధికారులు, మహిళా రైతులు పాల్గొన్నారు. పీఎంఏజెఏవై కింద జిల్లా



లో 1,205 మంది రైతులు లబ్ధిదారులుగా ఎంపిక కాగా కుప్పం నియోజకవర్గంలో 518మంది రైతులు ఎంపికయ్యారని, ఇందులో రూ.5వేలు విలువైన 2 టార్పాలిన్‌లు, రూ.1,830 విలువైన 200 లీటర్ల డ్రమ్ ఒకటి, రూ.1,020 విలువైన డ్రమ్ ఒకటి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ, జేసీ చేతుల మీదుగా మహిళా రైతులకు పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ కుప్పంలో చాలా గ్రామాలలో యంత్రాలు, రసాయనాలు లేని ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారన్నారు. వీరు ఆవు పేడ, గోమూత్రం, ఇతర ప్రకృతి సంభంధమైన ఎరువులను తయారు చేసుకుని సేంద్రీయ విధానంలో పంటలు పండిస్తున్నారన్నారు. ఈ పంట ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన ఆరోగ్యం, జీవన విధానం ఉంటుందన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్నప్పుడు వచ్చే చిన్నపాటి సమస్యలను అవగాహన ద్వారా అధిగమించి కొనసాగించాలని, తోటి రైతులకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ తరహా విధానం ద్వారా రైతులకు



ఆదాయం పెరుగుతుందని సేంద్రీయ వ్యవసాయానికి అవసరమైన సహాయం జిల్లా యంత్రాంగం అందిస్తుందన్నారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ కుప్పంలో పేదరికాన్ని రూపుమాపడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యంగా చేసుకున్నారన్నారు. కుప్పం అభివృద్ధికి గతంలో చేసిన హామీల అమలుకు సంబంధించి కొన్నింటికి ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు రావడానికి ముందే ఉత్తర్వులు జారీ చేశారన్నారు. మరి కొన్నింటి అమలుకు కార్యాచరణ ప్రణాళికను, అంచనా వ్యయాలను సిద్ధం చేయవలసిందిగా జిల్లా కలెక్టర్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. గత 30 సం.రాలలో కుప్పంలో జరిగిన అభివృద్ధికి మించి రానున్న ఐదేళ్లలో కుప్పం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తామన్నారు. 2014 సం. లో మహారాష్ట్ర కు చెందిన సుభాష్ పాలేకర్ ప్రకృతి వ్యవసాయాన్ని మనకు పరిచయం చేశారని, ఈ విధానం ద్వారా హానికర ఎరువులు మందుల వాడకం లేకుండానే సేంద్రీయ వ్యవసాయం సాధ్యమవుతుందన్నారు. 2014-19 మధ్య కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి మేరకు సుభాష్ పాలేకర్ మన రాష్ట్రాన్ని దత్తత తీసుకునేలా చేసి వివిధ ప్రాంతాలలో చాలా మంది రైతులకు శిక్షణ అందించడం జరిగిందన్నారు. ఈ శిక్షణలో భాగంగా రైతులకు జీవామృతం, వేప పిండి తయారీ విధానాలను నేర్పారన్నారు. తద్వారా రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్రం వచ్చిన రోజున వారి కుటుంబం తద్వారా సమాజం బాగుంటుందని ముఖ్యమంత్రి బలంగా నమ్ముతారని, డ్వాక్రా సంఘాల ఏర్పాటు, సూపర్ సిక్స్‌లో మహా శక్తి పథకం తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా రైతులు విజయ లక్ష్మి, నాగ భూషణమ్మ ప్రకృతి వ్యవసాయం ద్వారా పంట సాగు చేయడం వల్ల కలుగు లాభాలను దిగుబడి వివరాలను వారు పొందిన ప్రయోజనాలను కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ బాబు, మండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్, సుబ్బు, డిపిఎం వాసు, ఎస్సీ కార్పొరేషన్ ఇన్చార్జి ఈడి రాజ్యలక్ష్మి, నాయకులు, ఎంపీపీ డా.సురేష్ బాబు, ప్రవీణ్ కుమార్‌లు, మహిళా రైతులు పాల్గొన్నారు.



# రిజిస్ట్రార్‌గా చంద్రయ్య బాధ్యతలు స్వీకరణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యా లయం నూతన ఇన్చార్జి రిజిస్ట్రార్‌గా బి.చంద్రయ్య గురువారం బాధ్యతల స్వీకరించారు. ఇటీవల అనివార్య కారణాలవల్ల ప్రస్తుతం రిజిస్ట్రార్ గా కొనసాగుతున్న భౌతిక శాస్త్ర విభాగపు ఆచార్యులు ఓఎండి హుస్సేన్ రాజీనామా చేయడంతో ఆస్థానం ఖాళీ ఏర్పడింది. యూనివర్సిటీలోని యూజీసీ విభాగంలో జాయింట్ రిజిస్ట్రార్‌గా ఎంతో కాలంగా పరిపాలన అనుభవం కలిగిన బి.చంద్రయ్యకు వర్సిటీ ఉపకులపతి ఆచార్య వి.శ్రీకాంత్ రెడ్డి ఇంచార్జ్ రిజిస్ట్రార్‌గా నియమించడం జరిగింది. ఇన్చార్జి రిజిస్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన యుజిసి విభాగంలో జాయింట్ రిజిస్ట్రార్ బి.చంద్రయ్యకు ఇన్చార్జి రిజిస్టర్ గా పదోన్నతి లభించడం పట్ల బోధన, బోధనేతర ఉద్యోగులు, అకాడమీక్ కన్సల్టెంట్లు, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు.



# నగరంలో ట్రాఫిక్ పాయింట్ల తనిఖీ

**వన్ వేలు కచ్చితంగా అమలు చేయాలి**

**రద్దీ ప్రాంతాలలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి**

**జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నగర పరిధిలోని ట్రాఫిక్ పాయింట్లను జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆకస్మకంగా గురువారం తనిఖీ చేశారు. ఆయా ప్రాంతాలలో ప్రజలు, వాహనదారులు పడుతున్న కష్టాలను పరిశీలించారు. నగరంలో ప్రధానంగా నిత్యం రద్దీగా ఉండే రైల్వే స్టేషన్, కృష్ణాపురం ఠాణ, గోవిందరాజు స్వామి వెనుక వీధి, జనరద్దీ, ట్రాఫిక్ కష్టాలను గుర్తించారు. శాశ్వత పరిష్కారానికి దక్షిణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎస్పీ మాట్లాడుతూ గాంధీ రోడ్డు, చిన్న బజారు వీధి, తీర్థకట్ట వీధి, బండ్ల వీధి, కర్నాల వీధి, బేరి వీధి వీధులలో కచ్చితంగా వన్ వే అమలు చేయాలన్నారు. పూల మార్కెట్ షాపులకు ఇరువైపుల ఉన్న అడ్డంకులను తొలగించి పాదచారులకు ఆటంకం లేకుండా చూడాలన్నారు. అలాగే శ్రీగోవిందరాజ స్వామి ఉత్తర మాడా వీధిలో వాహనాలు పార్కింగ్ అమలు చేయాలని, గుడివెనకాల ఉన్న స్టేట్ బ్యాంకు అధికారులకు ముందు వాహనాలు పార్కు చేయకుండా సెక్యూరిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. రైల్వేస్టేషన్ ముందర పరిశీలించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడాలన్నారు. రైల్వే స్టేషన్ ముందు ఆటో స్టాండ్ వారితో మాట్లాడి చిన్న సమస్యలు పరిష్కరించాలని ట్రాఫిక్ డిఎస్పీకి ఆదేశించారు. ఎస్పీ మాట్లాడుతూ నగరంలో శ్రీవారి దర్శనానికి దేశ నలు మూలల నుంచి భక్తులు వస్తుంటారు. వారికి నగరంలో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూసే బాధ్యత పోలీసులుదేన్నారు. అనంతరం ట్రాఫిక్ రద్దీగా ఉండే ప్రాంతాలను పరిశీలించి ట్రాఫిక్ దారి ములింపు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నగరంలో ఎక్కడ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముఖ్యమైన కూడలిలో ఇలాంటి యంత్రం లేకుండా చూడాలన్నారు. ముఖ్యంగా స్కూల్ కాలేజీకి విద్యార్థులు వెళ్లే సమయాలలో ట్రాఫిక్ సమస్య రాకుండా క్రమబద్ధీకరించాలని ట్రాఫిక్ డిఎస్పి రమణకుమార్‌కు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డీఎస్పీలు రమణ కుమార్, తిరుపతి డిఎస్పి రవి మనోహరాచారి, సిఐలు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.



# వైభవంగా సుందరరాజ మహోత్సవాలు ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా ఆలయమైన సుందరరాజ స్వామివారి అవతార మహోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మధ్యాహ్నం శ్రీకృష్ణస్వామి వారి ముఖమండపంలో సుందరరాజ స్వామివారికి వైభవంగా అభిషేకం చేశారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరి నీళ్ళు, పసుపు, చందనాలతో వేడుకగా అభిషేకం నిర్వహించారు. సాయంత్రం శ్రీకృష్ణస్వామివారి ముఖమండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. రాత్రి స్వామివారు పెద్దశేష వాహనంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. కాగా శుక్రవారం రాత్రి స్వామివారు హనుమంత వాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో రమేష్, అర్చకులు బాబుస్వామి, సూపరింటెండెంట్ శేషగిరి, ఇతర అధికారులు, భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.





జనం కోసమే సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## సచివాలయానికి చిత్రపటాలు బహూకరణ

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం మండలం ఆర్‌కేవిబి పేట సచివాలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలను ఆర్‌కెవిబి పేట గ్రామానికి చెందిన తెలుగుదేశం జనసేన కూటమి నాయకులు, కార్వేటినగరం మాజీ మండల కార్యదర్శి హేమంత్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలసి గ్రామ కార్యదర్శికి అందజేశారు. అనంతరం అందరికీ, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పరిపాలన గ్రామంలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ తెలుగుదేశం పార్టీ యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ ఢిల్లీ బాబు నాయకులు నాగభూషణం రెడ్డి, దామోదరం,జనసేన పార్టీ నాయకులు వినోద్, అశోక్, రుకేష్, బిజెపి నాయకులు కార్యకర్తలు యువత, పాల్గొన్నారు.



## రాస్ వృద్ధాశ్రమలో అన్నదానం



**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం మండలం టీ.కే.ఎం పేట గ్రామం చెందిన ప్రణవిక్రశ్రీ మొదటి పుట్టినరోజు సంధర్భంగా వారి కుటుంబ సభ్యులు వృద్ధాశ్రమం నందు అన్నదానము పండ్లు స్వీటు కేకు వృద్దులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తండ్రి మహేష్ తల్లి మహేశ్వరి తాత బాలకృష్ణయ్య సర్పంచ్ ఆకుల మంగమ్మ ఎంపిటి సభ్యులు నందిని శంకర్, సురేష, మహేంద్ర బాబు, గోపాల్, డీలరు లక్ష్మీపతి, ధనరాజు, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ సప్లమెంటరీ ఫలితాల్లో ఐఆర్‌ఎం విద్యార్థుల ప్రతిభ



**కుప్పం, మేజర్ న్యూస్:** గురువారం విడుదలైన ఇంటర్ తొలి సంవత్సరం ఇంప్రూవ్ మెంట్ ఫలితాలలో పట్టణానికి చెందిన ఐ ఆర్ ఎం కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించినట్లు కళాశాల ఛైర్మన్ బి.యం.దయానిధి,కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ వై .మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఎం.పి.సి లో ఎన్. శ్రేయా 470 మార్కులకు గాను 464 మార్కులు,సి.ఈ.సీ లో బి.రాగిణి 456 మార్కులు, బై.పి.సి లో ఎస్.మేఘన 401 ,ఎం.పి.సిలో వి. మౌనిక 443 మార్కులు సాధించి టాపర్లు నిలిచినట్లు పేర్కొన్నారు. సి.ఈ. సి విభాగంలో టి.ప్రవళిక 450 మార్కులు ఎం.ఈ.సిలో ఆర్. మోహిత 440 మార్కులు సాధించారని తెలిపారు. ఈ విజయానికి కారకులైన అధ్యాపకులను ,విద్యార్థులను మరియు తల్లి తండ్రులను కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. లక్ష్మీ దేవి పాల్గొన్నారు.

## పొన్నేపల్లిలో ప్రసన్న సల్లాపురెమ్మ అమ్మవారి వార్షికోత్సవాలు



**శాంతిపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మఠం గ్రామ పంచాయతీ,పొన్నేపల్లి గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న సల్లాపురెమ్మ అమ్మవారి వార్షికోత్సవాలను గ్రామస్తులు మంగళవారం నుండి గురువారం వరకు మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో భాగంగా మొదటి రోజు ఉదయం అమ్మవారికి అభిషేకాలు చేశారు.రెండవ రోజు ఉదయం అమ్మవారికి అభిషేకం ప్రత్యేక అలంకారం,మహా మంగళహారతి ఇచ్చారు.అనంతరం భక్తులకు తీర్థ అన్న ప్రసాదాలు అందజేయడం జరిగింది.రాత్రి శ్రీ ప్రసన్న సల్లాపురెమ్మ అమ్మవారిని పచ్చగరిగె, బాణవేడుకలు,పలక వాయిద్యముల నడుమ అగ్నిగుండ ప్రవేశం చేయించారు.అనంతరం సల్లాపురెమ్మ అమ్మవారిని గ్రామ పురవీధుల్లో ఊరేగించడం జరిగింది.మూడవ రోజు అమ్మవారికి దీపారాధన, పొంగుళ్ళతో పాటు జంతుబలులు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పొన్నేపల్లి గ్రామస్తులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జూనియర్ రీసెర్చ్ ఫెలో కోసం దరఖాస్తుల ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో నాచురల్ ఆంటీ మైక్రోబియల్స్ ఫర్ ఫుడ్ ప్రిజర్వేషన్ నందు జూనియర్ రీసెర్చ్ ఫెలో కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రాజెక్టు డైరెక్టర్ ప్రొఫెసర్ కళారాణి, ప్రొఫెసర్ పి ఉమామహేశ్వరి దేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ దరికిస్తలను పోస్టు ద్వారా లేదా మెయిల్ ద్వారా పంపాలన్నారు. పూర్తి వివరాలకు తమ వెబ్సైట్‌లో పొందగలరని కోరారు.

## సీజన్ వ్యాధులపై అప్రమత్తతగా ఉండండి

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** వర్షాకాలం ప్రారంభం కావడంతో సీజన్ వ్యాధులు గ్రామీణ ప్రాంతాల్లో ప్రబలే అవకాశం ఉందని దీనిపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని చంద్రగిరి ఎంపీడీవో సూర్య సాయి అన్నారు. చంద్రగిరి పి.హచ్.సి.లో గురువారం ఆరోగ్య సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పారిశుధ్యంపై దృష్టి పెట్టాలన్నారు. డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలు ఇలాంటి వ్యాధులపై ఎప్పటికప్పుడు గ్రామీణులకు సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ కుసుమ, ఐసిడీఎస్ సూపర్వైజర్లు అనిత, నాగరాణి ఎంపీహెచ్‌ఈవో ఈశ్వరయ్య, పలువురు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# దుల్హాన్ చంద్రన్న పెళ్లి కానుక అమలపై హర్షం

**- తెలుగుదేశం నేత షాకీర్ ఆలీ**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పేద ముస్లిం యువతుల వివాహానికి ఆర్థిక సహాయం చెయ్యాలనే ఉద్దేశంతో దూల్హన్ -చంద్రన్న పెళ్లి పధకాన్ని అమలు చెయ్యబోతున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2014 తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నారా చంద్రబాబునాయుడు పేద ముస్లిం బాలికల వివాహం కోసం దుల్హన్ పేరిట 50,000 అందించేరు అని తెలుగుదేశం పార్టీ మైనారిటీ నేత సాకీర్ ఆలీ ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 వైసీపీ ప్రభుత్వం లక్ష రూపాయలు ఇస్తామని చెప్పి వైయస్సార్ పెళ్లి కానుక అని పేరు మార్చుకున్నారు కానీ అమలు కాకుండా ఆంక్షలు పెట్టి ఒక్కరికి కూడా ఇవ్వలేదు. అందుకనే టీడీపీ అధికారంలో రాగానే దూల్హన్ పధకాన్ని పేరు మర్చి ప్రతి పేద



ముస్లిం యువతి వివాహానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందించే పధకాన్ని అమలు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చెయ్యాలని ఆదేశించడం జరిగింది. దూల్హన్ పధకాన్ని అమలు చేస్తునందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్‌కి శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాలు అనివార్యం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతదేశం బలమైన ఆర్థిక శక్తిగా పురోగతి సాధించాలంటే ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాలు అవలంబించాల్సిన అవసరం చాలా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాలసుబ్రమణ్యం అన్నారు. శ్రీకాళహస్తి పుచ్చలపల్లి సుందరయ్య భవన్లో జరుగుతున్న సిపిఎం శాఖా కార్యదర్శుల రాజకీయ శిక్షణా తరగతులకు బాలసుబ్రమణ్యం గురువారం అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వ విధానాల కారణంగా భారతదేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమవుతుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్థిక మాంద్యం నుంచి బయటపడాలంటే భూ సంస్కరణలు కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. అంబానీ, ఆదానీల కోసం విదేశాల నుంచి అనవసర దిగుమతులు తగ్గించాలనీ, స్వదేశం, విదేశం అన్న తేడా లేకుండా దాచి పెట్టిన నల్ల ధనాన్ని వెలికి తీయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగాన్ని వృద్ధి చెయ్యడంతో పాటు ప్రత్యక్ష పన్నుల వాటా పెంచాలని కోరారు. అదేవిధంగా ప్రజలపై పరోక్ష పన్నుల మోతను అరికట్టాలనలని చెప్పారు ఇరుగు, పొరుగు దేశాలతో




సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

సత్సంబంధాలతో పాటు మంచి విదేశాంగ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. అన్నింటికీ మించి ఉపాధి హామీకి నిధుల పెంపు, నాణ్యమైన విద్య, వైద్యం అందించాలన్నారు. అన్ని రాష్ట్రాలు అభివృద్ధి అయ్యేలా అధికార వికేంద్రీకరణ జరగాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య, పట్టణ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య, వెంకటేష్, మనోహర్, వెలివేంద్రం, కుప్పమ్మ, రాజా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని పాదిరి కుప్పం పంచాయతీలో ఉన్న ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు శ్రీ సరస్వతీ మాత సేవ సమాజము స్వచ్ఛంద సంస్థను వారిచే పిల్లలకు కావలసిన నోటు పుస్తకాలు ప్లేట్లు గ్లాసులు విద్యార్థులు కావలసిన అన్ని వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సంస్థ సభ్యులు మాట్లాడుతూ 2004 సంవత్సరంలో 9 మంది సభ్యులతో



ప్రారంభించి నేడు 300కు పైగా సభ్యుల సభ్యత్వం కలిగి పుత్తూరు పరిసరాలలోని ప్రాథమిక ,ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు చదువుకొనుటకు కావలసిన కనీస అవసరాలు అయినా బ్యాగు , పలక, నోట్ బుక్స్, జామెంట్రీ బాక్స్ ,పెన్నులు ,పెన్సిల్స్, ఎరైజర్ , మెండర్, ప్లేటు గ్లాసులను వితరణ చేయుచున్నారు అని సంస్థ సభ్యురాలు జ్యోతి తెలిపారు. ప్రస్తుతం మండలంలోని పాదిరి కుప్పం ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లోని ఒకటి నుండి 5వ తరగతి వరకు చదువు విద్యార్థులకు సుమారు 17,500 రూపాయల విలువ గల విద్యా సామాగ్రిని మండల విద్యాశాఖ అధికారి విజయ కుమార్ మనోజ్ కుమార్ చేతుల మీదుగా అందించడమైనది కార్యక్రమాన్ని ఉద్దేశించి అందరు విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని మంచి విద్యావంతులు కావాలని తెలియజేసిరి. మండల ప్రాథమిక స్థాయి నుండి పిల్లలలో మంచి లక్షణాలను పెంపొందించి విద్య పట్ల ఆసక్తిని రేకెత్తించి ఉన్నత చదువులు చదువుటకు ప్రోత్సహించాలని తెలియజేసేరు ఈ కార్యక్రమములో ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సుప్రసన్న ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లీలా కుమారి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పుంగనూరులో పెద్దిరెడ్డికి షాక్ ఇచ్చిన కౌన్సిలర్లు



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వంలో రెండవ స్థానంలో ఉండి తన దైన శైలిలో స్థానిక సంస్థల ఎన్నికల్లో, మున్సిపాలిటీ.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రత్యర్థిపార్టీని సైతం నామినేషన్ వేయనీయ కుండా, తన అధికార బలం, అంగబలం చూపించి ఆంధ్రరాష్ట్రం మొత్తాన్ని తన గుప్పెటలో పెట్టుకోవాలని చూసిన పుంగనూరు శాసన సభ్యుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి పుంగనూరు మున్సిపల్ చైర్మన్ తో సహా పదమూడు మంది కౌన్సిలర్లు తెలుగుదేశం పార్టీ లో ఫుంగనూరు నియోజక వర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆద్వర్యం లో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆద్వర్యం లో అభివృద్ధి జరుగుతుందని,కావున మేమంతా తెలుగుదేశం లో చేరామని తెల్పారు.ఈ సందర్భంగా చౌడేపల్లి లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అండదండలతో కొందరు నాయకులు గ్రామపంచాయతీ ఎన్నికల సమయం లో భారత రాజ్యాంగం సాక్షిగా ఏక పక్షం గా కనీసం తమ వాక్ స్వాతంత్రపు హక్కును కాలరాశారని,ఏమైనా మాట్లాడితే బినామి కేసులు పెట్టచారని, ప్రస్తుతం చౌడేపల్లి లో గల సర్పంచులకు అంత దమ్ముంటే మూకుమ్మడిగా రాజీనామా చేసి ఓటింగ్ లో గెలవాలని గుసగులు వినిపిస్తున్నాయి.అంతే కాకుండా చెరువులు,వాగులు,వంకలు,దేవాదాయ భూములను సైతం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అండచూసుకొని ఆక్రమించారని అనేక విమర్శలు వినిపిస్తున్నాయి.ఎవరెవరైతే ఆక్రమణలు చేశారో వాళ్ళు స్వచ్ఛందముగా వదిలిపెట్టడం వలన బాగుంటుందని,లేదా వీళ్ళు ఏవిధముగా సదరు ఆస్తులు సంపాదించారో సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం అవినీతిని వెలికి తీసి వాళ్ళ బండారం బయట పెడతామని కార్యకర్తలు ,విమర్శకులు అంటున్నారు.

## దివ్యాంగులను అన్నివిధాల ప్రోత్సాహించాలి : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** మానసిక, శారీరక వికలాంగులను అన్ని విధాల ప్రోత్సాహించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. హెలెన్ కెల్లర్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన చెప్పారు. వికలాంగురాలైన హెలెన్ కెల్లర్ తన విశేష ప్రతిభతో నోబుల్ పురష్కారాన్ని పొంది తన ఖ్యాతిని ప్రపంచానికి చాటిందని ఆయన చెప్పారు. జీవకోనలోని విశ్వం స్కూల్ లో హెలెన్ కెల్లర్ జయంతిని స్వచ్ఛంద సంస్థ దీన జన సేవా సమితి నిర్వహించింది. ముఖ్యఅథిదిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు దీన జన సేవా సమితి ఏర్పాటు చేసిన బెడ్స్, ఫ్యాన్స్ వికలాంగులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య రంగం ఎంత అభివృద్ధి చెందినా కొన్ని వ్యాధులకు ఇంకా మెరుగైన వైద్యం అందుబాటులోకి రావాల్సి ఉందని అన్నారు. సెరిబ్రల్ పాలసికి గురైన పిల్లలతో పాటు వృద్ధులను సానుభూతితో చూడాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో జనసేన తిరుపతి పరిశీలకులు తమ్మినేని వెంకటేశ్వర్లు, టిడిపి కార్పోరేటర్ అన్నా సంధ్య, ఇస్కాన్ కార్యదర్శి లీలా పారాయణ ప్రభూజీ, విశ్వం స్కూల్స్ అధినేత విశ్వనాథ రెడ్డి, బండ్ల లక్ష్మీపతి రాయల్, కుమారెమ్మ, శరత్ కుమార్ పాల్గొన్నారు.